## మహిళల త్యాగానికి వెలకట్టలేము : మహిళా దినోత్సవంలో పలువురు వక్తలు



నక్కపల్లి, మార్చి 8, ప్రభాతవార్త

సమాజంలో మహిళలు అన్ని రంగాలలో అగ్రబాగా నిలుస్తున్నారని వారి కష్టానికి వారి ప్రతిభకు వెలకట్టలే మని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీలు అన్నారు. మార్చి 8వ తేదీ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో వెలుగు ఏపిఎం శ్రీనివాసరావు సార ధ్యంలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు సంయుక్తంగా మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు తమ దైనందిన జీవితంలో గృహిణిగా, ఉద్యోగినిగా విభిన్న పాత్రలు



నిర్వర్తిస్తూ అటు ఇంటిని, ఇటు సంస్థను అగ్రపథంలో నిలుపుతున్నారని ప్రసంశించారు. సివిల్ సర్వీసెస్ తో పాటు పోటీ పరీక్షలన్నింటిలోనూ మహిళలే అగ్రభాగాన నిలుస్తూ ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతున్నారన్నారు. ఇదే కాకుండా రాజకీయ రంగంలో కూడా ఉన్నత శిఖరాల్లో ఉన్నారని వారిని చూసి ఎంతో గర్వపడాలని అన్నారు సమాజంలో మహిళకున్న పాత్ర ఏ ఒక్కరికి ఉండదని అన్నారు. మహిళలను పూజిస్తే దేవతలను పూజించినట్లేనని తల్లిగా గృహిణిగా ఎన్నో విభిన్న పాత్రలు పోషిస్తూ కుటుంబ భారాన్ని మోస్తూ పిల్లల జీవితానికి ఒక మంచి మార్గాన్ని చూపిస్తూ శభాష్ అనిపిం చుకునే వారిలో మహిళ ఒకరిని అన్నారు. కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయురాలుగా అడుగుపెట్టిన అనితమ్మ ఈనాడు రాజకీయాలు అడుగుపెట్టి రాష్ట్ర హోం మంత్రిగా ఎంతోమంది మహిళలకు స్ఫూర్తినిస్తూ ధైర్యాన్నిస్తూ అందిస్తున్న సేవలు ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నాయని అన్నారు. అటువంటి మహిళ ఈ నియోజకవర్గంలో మనందరి మధ్య ఉండడం అదృష్టమని అన్నారు. రామకృష్ణ మాట్లాడుతూ మహిళలు ఎల్లప్పుడూ మానసికంగానే కాకుండా శరీరకంగా, ఆరోగ్యంగా ఉండాలని, అందుకు మంచి ఆహార పద్ధతులు పాటించడం చాలా అవసరమని సూచించారు. ఎండిఓ దెందుకూరి సీతారామరాజు మాట్లాడుతూ మహిళా ఉద్యోగిణుల సంక్షేమం కోసం అవసరమైన చర్యలు అమలు చేస్తున్నామన్నారు. అనంతరం వారి చేతుల మీదుగా జడ్పిటిసి గోసల కాసులమ్మ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కొల్లాటి అనంతలక్ష్మి, మండలంలో ఉన్న మహిళా సర్పంచులు, ఉద్యోగులు, వివిధ ప్రభుత్వ సంస్థలలో పని చేస్తున్న మహిళలను వారి చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. సర్పంచులు రెడ్డి వరహాలు తోపాటు దార్ల కృష్ణ, అయినంపూడి అప్పలరాజు, ఆకేటి సత్యనారాయణ, అడపా గణేష్, వెలుగు రాజు, వెలుగు సిబ్బంది ఉన్నారు.

## డ్వాక్రా మహిళలకు చెక్కు పంపిణీ



నక్కపల్లి, మార్చి 8, ప్రభాతవార్త

అంతర్జాతీయ దినోత్సవ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో ఏపీఎం శ్రీనివాసరావు సారధ్యంలో 25 గ్రూపులకు మంజూరైన బ్యాంక్ అనుసంధాన రుణాల చెక్కును ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పీటీసీ గోసల కాసులమ్మ ల చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. ఏపీఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ 25 మహిళా సంఘాలకు 2 కోట్ల 39లక్షల రూపాయలు మంచురయిందని ఆ చెక్కును మహిళా దినోత్సవ రోజు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేశ్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, మహిళా సమైక్య అధ్యక్షురాలు కొల్నాటి అనంతలక్ష్మి, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వెలుగు సిబ్బంది తోపాటు అయినంపూడి అప్పలరాజు రెడ్డి వరహాలు దార్ల కృష్ణ ఉన్నారు.

## గంటా శ్రీనివాసరావులకు ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణ ఆహ్వాన పత్రిక

నక్కపల్లి, మార్చి 8, ప్రభాతవార్త



ఈనెల తొమ్మిదవ తేదీ నుంచి ప్రారంభం గానున్న నక్కపల్లి మండలం ఉపమాక వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవాలకు రావలసిందిగా, శనివారం రాష్ట్ర మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు ఆహ్వాన పత్రికను టిడిపి నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి, కర్రి వెంకట సత్యనారాయణలు కలిసి అందజేశారు.

## ఆత్మీయ సమావేశానికి భూమి పూజ



నక్కపల్లి, మార్చి 8, ప్రభాతవార్త

అత్యంత ప్రతిష్టాత్మకంగా పాయకరావుపేట నియోజకవర్గం కేంద్రంగా మండలం లోని గొడిచెర్ల గ్రామం వద్ద జరిగే జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి శనివారం నియోజకవర్గ కన్వీనర్ గెద్దం బుజ్జి చేతుల మీదుగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10న ఉమ్మడి విశాఖ జిల్లా ఆత్మీయ సమావేశం జరగనున్నదని చెప్పారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో 10వ ఆవిర్భావ దినోత్సవం జరుగుతుందని, ఆ సభ జరిగే ముందు పాయకరావుపేట నియోజకవర్గంలో 20 మంది శాసనసభ్యులు సమక్షంలో ఆత్మీయ సమావేశం జరగడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వద్ద జరిగే ఈ ఆవిర్భావ దినోత్సవానికి కార్యకర్తలందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెలగా సుధాకర్, మండల ఉపాధ్యక్షులు నల్లరత్నాజిలు ఉన్నారు.

## ఘనంగా మహిళ దినోత్సవం



నక్కపల్లి, మార్చి 8, ప్రభాతవార్త

ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా ఎస్ రాయవరం మండలం అడ్డ రోడ్డు సర్కిల్ కార్యాలయంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా పట్టణంలోని ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహిళా దినోత్సవ వారోత్సవాలు నిర్వహించిన కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థినిలకు సిఐ ఎల్.రామకృష్ణ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. స్టేషన్లో ఉన్న మహిళా పోలీసులను సత్కరించారు. ఎస్సై విభీషణరావు ఉన్నారు.

## స్వామి వారి కళ్యాణ శుభ పత్రిక ఆవిష్కరణ



అనకాపల్లి, మార్చి 8, ప్రభాతవార్త

ఈనెల 10వ తేదీన దేమునిగుమ్మం శ్రీ స్వయంభు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి వార్షికళ్యాణం మహోత్సవం శుభ పత్రిక ను ధర్మకర్తల మండల చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, ఆలయ ఈవో టి.రాజసులోచన, దేవాలయం అర్చకులు పులఖండం గిరిబాబు ఆవిష్కరించారు. కళ్యాణం వివరాలు.. తొమ్మిదో తేదీ రాత్రి 7 గంటలకు సంకల్పం, 10 తేదీ ఉదయం 9 గంటలకు ధ్వజా రోహణం, సాయంత్రం స్వామివారిని ఊరేగింపుతో వెళ్లి మల్లవరపు వారి వీధిలో ఎదురు సన్నాహం, రాత్రి 8-30 నిమిషములకు కళ్యాణ మహోత్సవం, 11 వ తేదీ స్థాలీపాకం, 12వ తేదీ ఉదయం 6:30 నుండి సాయంత్రం 6:30 వరకు అర్ధ ఏకాహం సదస్య మహోత్సవం, 13వ తేదీ గరుడ వాహన సేవ అనకాపల్లి పురవీధులలో స్వామివారి ఊరేగింపు చోర సంవాదం, 14వ తేదీ 9 గంటలకు ధ్వజావరోహణం, సాయంత్రం 7గంటలకు డోలోత్సవం, 15వ తేదీ మధ్యాహ్నం 12గంటలకు అన్న సమారాధన, సాయంత్రం 6గంటలకు ద్వాదశకలశార్చన సప్త ప్రాకార సేవ పుష్పయోగోత్సవం, దర్పణ దర్శనం, జరుగుతుందని తెలిపారు. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా ధర్మకర్తల మండలి చైర్మన్ ఆధ్వర్యంలో దేవాలయం ప్రధాన అర్చకులు పులకండం గిరిబాబు సతీమణి నాగిని రమకి ఎగ్జిక్యూటివ్ అధికారి టి.రాజసులోచనకి మహిళా ధర్మకర్తలకు సత్కారం చేసి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పులకండం ప్రసాద్ బాబు ధర్మకర్తలు గోలి మురళి, సిహెచ్ నూకరాజు, వేదుల సూర్యప్రభ, కొణతాల అరుణ, సోమదుల తులసి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పోలీసులను ఘనంగా సత్కరించి సిఐ అప్పన్న

పాయకరావుపేట, మార్చి 8, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం పాయక రావుపేట సిఐ గంట్లాన అప్పన్న ఆధ్వర్యంలో పోలీ సులు, సచివాలయ మహిళా పోలీసులు, పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని శ్రీ లక్ష్మి థియేటర్ సెంటర్లో ముందుగా మానవహారం చేపట్టిన పోలీసులు అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఆ తరువాత పోలీసు స్టేషన్లో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసిన సిఐ అప్పన్న మహిళా ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని గ్రామ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులను శాలువాలతో సత్కరించి, అభినందించారు. ఎస్ఐలు జుత్తు పురుషోత్తం, ఎస్ సన్యాసిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశానికి అధికారుల గైర్హాజర్‌పై ఎంపీపీ బోదుపు గోవిందు తీవ్ర ఆగ్రహం..




ఎలమంచిలి, మార్చి 8, ప్రభాతవార్త

పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశం ఎంపీపీ బోదుపు గోవిందు అధ్యక్షతన నిర్వహించారు. బోదుపు గోవింద్ మాట్లాడుతూ మండలంలో గల ఎంపీటీసీలు జడ్పిటిసిలు సర్పంచులు ఈ సమావేశాన్ని హాజరవుతున్నారని, ఈ సమావేశంలో గ్రామాలలో గల సమస్యలు పరిష్కరించడానికి వారికి ఉన్న సమస్యలను అధికారులు దృష్టికి తేవడానికి ఎంతో ఉపయోగపడుతుందని,అలాంటి ఈ మండల సమావేశానికి రెవెన్యూ అధికారులు రాకపోవడంతో ఏమిటని ప్రశ్నించారు. ఒక ప్రక్కన ప్రభుత్వం అన్ని విధాల పంచాయతీలను అభివృద్ధి చేస్తుందని అంటున్నారని కానీ ఇక్కడ రెవెన్యూ అధికారులు మాత్రం మండల సమావేశానికే రాకుండా ఏం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. అనంతరం వివిధ శాఖలకు చెందిన అధికారులు పంచాయతీల్లో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను సమావేశంలో ప్రజాప్రతినిధులు ముందు ఉంచారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజాన శేషు, జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి, ఎంపీడీవో అధికారులు సర్పంచులు పాల్గొన్నారు.

## వెలుగు ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

ఎలమంచిలి, మార్చి 8, ప్రభాతవార్త



మండలంలోని లైన్ కొత్తూరు గ్రామంలో గల వెలుగు స్త్రీ శక్తి భవన్‌లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం సంఘ ప్రతినిధులు గ్రామ సంఘ ప్రతినిధులను సత్కరించి సన్మానించారు. మండల సమైక్య అధ్యక్షులు వెంకటమణి ,సెక్రటరీ జి పరమేశ్వరి ,కోశాధికారి జి రేవతి, జి పద్మావతి లను ఎంపీపీ బోదుపు గోవింద్, జడ్పిటిసి సంధ్యారాణి చేతుల మీదుగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోదుపు గోవింద్ మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందుతూనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహేష్ లే లే గ్రామానికి బలం దేశానికి స్ఫూర్తి అని అన్నారు. మహిళలు తమ శక్తి సామర్థ్యాలతో కాళ్ళ మీద నిలబడి మగవారికి దీటుగా అన్ని రంగాల్లోనే అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. అనంతరం మండల సమైక్య ఏపిఎం రాణి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ ఆఫీసర్ భారతిని సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఏవో, ఐసిడిఎస్ సూపర్వైజర్ మహిళలు పాల్గొన్నారు

## మెప్మా ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

ఎలమంచిలి, మార్చి 8, ప్రభాతవార్త



పట్టణములోని మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ రమా కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి మెప్మా ఆధ్వర్యంలో ఉన్న స్వయం సహాయక సంఘాలన్నీ మంచి ఫలితాలను రాబడుతున్నారని, మహిళలు స్వయంగా తమ కాళ్ళ మీద నిలబడే విధంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. మీరు తయారు చేస్తున్న వస్తువులు నేడు ఆన్లైన్ ఫారం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచడం మంచి శుభ పరిణామాన్ని అన్నారు. అనంతరం పట్టణంలోని ప్లాస్టిక్ కవర్ల నిషేధం అమల్లో ఉన్న సందర్భముగా ప్రతి ఒక్కరూ గుడ్డ సంచలనం వినియోగించాలని సూచించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన గుడ్డ సంచులను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలోని మున్సిపల్ చైర్ పర్సన్ ప్రసాద్ రాజు, మెప్మా సీఎం ఎం పద్మావతి, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రమేష్‌కు స్వామివారి ఆహ్వాన పత్రిక

నక్కపల్లి, మార్చి 8, ప్రభాతవార్త



ఈనెల 14వ తేదీన మండల కేంద్రమైన బండారుపేటలో అత్యంత వైభవంగా నిర్మించిన కోదండ రాముని ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి ఆలయ ఉత్సవ కమిటీ బాధ్యులు శనివారం ఆహ్వాన పత్రికను అందజేశారు. అనకాపల్లి ఎంపీ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసినవారు ముందుగా ఆయనను సత్కరించి అనంతరం ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. ఆయన కలిసిన వారిలో మాజీ సర్పంచ్ మీసాల ఉమామహేశ్వరరావు, బండారు రాము, మాచర్ల నాగభూషణం, మొండి సత్తిబాబు, ఈశ్వరరావు, మణికంఠ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు..

### పట్టణంలో ర్యాలీ నిర్వహించిన పట్టణ పోలీసులు...



ఎలమంచిలి, మార్చి 08 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణ పోలీస్ స్టేషన్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ర్యాలీలో పరవాడ డి.ఎస్.పి విష్ణు స్వరూప్, మున్సిపల్ చైర్ పర్సన్ పిల్ల రమా కుమారి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరవాడ డీఎస్పీ విష్ణు స్వరూప్ మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని పాఠశాలల్లో కాలేజీల్లో ఎస్సే రైటింగ్ పోటీ పరిస్థితి నిర్వహించామని వాటిలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు. మహిళలకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని అన్నారు. మహిళల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తించిన, అసభ్యంగా ప్రవర్తించిన వెంటనే పోలీసులను ఆశ్రయించిన వవారికి ప్రత్యేక రక్షణ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఓపెన్ హౌస్ ఏర్పాటు చేశామని ఎవరైనా ఎప్పుడైనా నిర్భయముగా పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై సావిత్రి, రూరల్ ఎస్సై ఫణీంద్ర, ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది విద్యార్థినులు ర్యాలీలో పాల్గొన్నారు.

## 'కొప్పిశెట్టి'ని సత్కరించిన ఆలయ నిర్వాహకులు



నక్కపల్లి, మార్చి 08 ప్రభాతవార్త

శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయాలకు శని వారం దర్శనానికి వచ్చిన టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ను ఆలయ నిర్వహకులు సత్కరించి స్వామి వారి చిత్రపటం అందజేశారు. ఆయనతో పాటు టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు అడ్డూరి లోవరాజు, ఆకేటి సత్యనారాయణ లు దర్శించుకున్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : ఎంపీపీ కలగాలక్ష్మీ

కశింకోట, మార్చి 8, ప్రభాతవార్త



సమాజంలో ప్రతి కుటుంబంలో అమ్మాయి ఉన్నత చదువులు చదవడంతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని మండల ఎంపీపీ కలగ లక్ష్మీ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడు కలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం ఆరేళ్ల నుంచి 14 ఏళ్ల బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. సమాజంలో మహిళ పాత్ర చాలా గొప్ప దని, మహిళ లేకపోతే మానవ మనుగడ లేదన్నారు. కుటుంబంలో పురుషులతో పాటు మహిళలకు సమాన ఆస్తి హక్కు ఉంటుందని గుర్తు చేశారు.మహిళలు సమాజ సేవా కార్యక్రమంలో పాల్గొని, రాజకీయాలలోకి రావాలన్నారు. మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈసందర్భగా ఈఓపిఆర్డి వెంకట లక్ష్మీ ను ఎంపీపీ కలగ లక్ష్మీ, వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సిరం వెంకట లక్ష్మీలు ఘనంగా సత్కరించారు.అలాగే మండలంలోని మహిళా ప్రజాప్రతినిధులు, అధికారులను సత్కరించి, మెమొంట్ ఎంపీపీ లక్ష్మీ అందచేసారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రవి కుమార్, ఉగ్గినపాలెం గ్రామ సర్పంచ్ కలగ గున్నయ్య నాయుడు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందించిన సిఐ స్వామి నాయుడు

కసింకోట, మార్చి 8, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారసువాల లో భాగంగా మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు శనివారం సీఐ అల్లు స్వామి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు సీఏ సోమనాథ్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు కే లక్ష్మణరావు, మనోజ్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## కసింకోట పోలీస్ స్టేషన్‌కు చేరిన 10వ తరగతి పరీక్ష పత్రాలు



కసింకోట, మార్చి 8, ప్రభాతవార్త

ఈనెల 15 నుంచి జరగబోవు 10వ తరగతి పరీక్షల నిమిత్తం శనివారం కసింకోట పోలీస్ స్టేషన్కు పరీక్ష పత్రాలు చేరాయి. మండలంలోని ఏడు కేంద్రాల్లో 10వ తరగతి పరీక్షలు నిర్వహించవలసి ఉండగా కసింకోట బాలురు బాలికల ఉన్నత పాఠశాలాలు, సెయింట్ జాన్ స్కూల్, తాళ్లపాలెం నర్సింగపల్లి కన్నూరు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 పరీక్షలు నిర్వహించనున్నారు. నర్సంపల్లి కన్నూరు పాలెం కేంద్రాల మినహా మిగతా ఐదు కేంద్రాల పరీక్ష పత్రాలు కసింకోట పోలీస్ స్టేషన్లు చేరగా, నరసింగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష పేపర్లు ఎలమంచిలి పోలీస్ స్టేషన్కు చేరగా, కన్నూరు పాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పరీక్ష పత్రాలు మాకవరపాలెం పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ పరీక్ష పత్రాలు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమక్షంలో పోలీసు సిబ్బంది సీల్ వేసి పోలీస్ స్టేషన్లో భద్రపరిచారు.

## మహిళా శ్రామిక విముక్తి ప్రదాత డా.బిఆర్ అంబేద్కర్

పాయకరావుపేట,మార్చి 8, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని " దళిత బహుజన శ్రామిక మహిళా హక్కుల పోరాట దివస్‌గా పాటిస్తూ శనివారం పట్టణంలోని పరివర్తన నిలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత, మహిళా హక్కుల సాధన ప్రధాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి దళిత బహుజన పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత బహుజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ మహిళలకు స్వేచ్ఛ, సమానత్వం, స్త్రీల జీవన సామాజిక రిజర్వేషన్లు, హక్కులను చట్టబద్ధత చేసిన ఘనత అంబేద్కర్‌కు దక్కుతుందన్నారు. అసంఘటిత రంగాల్లో మహిళల హక్కులు, సమాన వేతనం, కనీస వేతనం, ప్రసూతి సెలవులు, విద్యా ఉద్యోగ అవకాశాలు, రాజకీయ పరిపాలన రంగాలలో నేడు మహిళలకు ఇస్తున్న ప్రత్యేకమైన అవకాశాలన్నీ అంబేద్కర్ సాధించినవేనన్నారు. దేశంలో మొట్టమొదటిసారి మహిళలపై అనాదిగా సనాతన వాదులు సృష్టించిన ఆంక్షలుకు వ్యతిరేకంగా పురుష సమాజంతో సమానంగా ఉండే విధంగా వివిధ చట్టాల ద్వారా మానవ హక్కులు కల్పించి, పార్లమెంట్ లో హిందూ కోడ్ బిల్లు ప్రవేశపెట్టి, మహిళా రిజర్వేషన్ల సామాజిక న్యాయం సాధన కోసం తన కేంద్ర న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన తొలి త్యాగధనుడు డాక్టర్ అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు దాసరి అన్నపూర్ణ, పార్టీ జిల్లా అధ్యక్షులు దువ్వాడ దావీదు, నాయకులు బోడపాటి లక్ష్మి, బడుగు అచ్చారావు, చిరుకూరి అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఆర్థిక స్థితిగతుల సర్వే.!



నక్కపల్లి, మార్చి 8, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజలకు సంబంధించిన ఆర్థిక స్థితిగతుల తో పాటు కుటుంబ పరిస్థితుల పైన ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని మండలంలోని ఉపమాక గ్రామంలో శనివారం ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి వారి పరిస్థితిని అడిగి వివరాలు సేకరిస్తున్నారు. ఆయనతోపాటు సర్పంచ్ ప్రగడ వీరబాబు, పంచాయతీ కార్యదర్శి సిహెచ్. జయప్రకాష్ ఉన్నారు.

## జనసేన సభా వేదిక స్థల పరిశీలన.!

నక్కపల్లి, మార్చి 8, ప్రభాతవార్త



మండలంలోని గొడిచెర్ల గ్రామ జాతీయ రహదారి పక్కన ఉన్న స్థలంలో ఈనెల 10న జరగబోయే ఉమ్మడి విశాఖ జిల్లా ఆత్మీయ సమావేశానికి అవసరమైన సభా స్థలాన్ని అందుకు సంబంధించిన పనులను పాయకరావుపేట నియోజవర్గ పరిశీలకులు మల్లాడి రాజేంద్ర ప్రసాద్ నియోజకవర్గ ఇన్చార్జి గెద్దం బుజ్జి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం పరిశీలించారు. ఆయనతోపాటు జనసేన పార్టీ నాయకులు తోట నగేష్, నీటి కాలువ అధ్యక్షులు గెద్దం చైతన్య, గెద్దం ఆకాష్, నాలుగు మండలాల అధ్యక్షులు వెలగా సుధాకర్, యగదాసు నానాజి, పప్పల శివ, సింగంపల్లి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవవరపు రఘు, జిల్లా కార్యదర్శి పల్లి దుర్గారావు, జగ్గన్నదొర, నక్కపల్లి మండల ఉపాధ్యక్షులు నల్లల రత్నాజి, ఎంపీటీసీ మాకినీడి చిట్టిబాబు, తుమ్మల శ్యామ్, తమ్మల గణేష్, కె.శ్రీను తదితరులు ఉన్నారు.

## పేకాట శిబిరంపై దాడి

నక్కపల్లి, మార్చి 8, ప్రభాతవార్త

మండలంలోని దోసలపాడు శివారు చీడిక వద్ద పేకాట ఆడుతున్న శిబిరంపై సీఐ కె.కుమార స్వామి ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజామున దాడి చేశారు. ఈ దాడిలో ఎనిమిది మందిని అదుపులో తీసుకుని వారి వద్ద నుంచి 65,250 నగదు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సన్నీ బాబు తెలిపారు.

## పెద్దిరాజుపాలెంలో మహిళా ఉద్యోగులకు సత్కారం

పాయకరావుపేట, మార్చి 8, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని గోపాలపట్నం పంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తోన్న మహిళా ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. భారత చైతన్య యువజన (బిసివై) పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ నాయకుడు కొర్ని నానీ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కేక్ కట్ చేసి మహిళా ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్య, సచివాలయ, అంగన్ వాడీ ఉద్యోగినులందరినీ శాలువాలతో ఘనగా సత్కరించారు. అనంతరం నానీ యాదవ్ మాట్లాడుతూ భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ పార్టీలో మహిళలకు ఎంతో ప్రాధాన్యత కల్పిస్తున్నారని చెప్పారు. రామచంద్ర యాదవ్ స్ఫూర్తితో పాయకరావుపేట నియోజకర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నక్కా రాజులు, ఇసరపు శివ, కొర్ని తాతాజీ, కొర్ని అప్పలరాజు, గార్ల సతీష్ పాల్గొన్నారు.

## ముమ్మరంగా శానిటేషన్ పనులు



నక్కపల్లి, మార్చి 8, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవంలో భాగంగా డిపిఓ ఆదేశాల మేరకు ఎండిఓ దెందుకూరు సీతా రామరాజు పర్యవేక్షణలో కార్యదర్శి సిహెచ్. జయప్రకాష్ ఆధ్వర్యంలో సర్పంచ్ ప్రగడ వీం˘బాబులు కలసి ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొకుండా రహదారి మార్గాల వద్ద మిగతా ప్రాంతాల్లో శానిటేషన్ పనులను పూర్తి చేశారు. అనంతరం ఎండిఓ బంధురు సరస్సు, మిగతా ప్రాంతాల్లో పరిశీలించి సంబంధిత కార్యదర్శులకు బాధ్యతలు అప్పచెప్పారు. వారితోపాటు కార్యదర్శులు పివిపి రాజశేఖర్ ఉన్నారు.

## మహిళలతోనే సమాజ అభివృద్ధి ముడిపడి ఉంది

అనకాపల్లి, మార్చి 8, ప్రభాతవార్త

మహిళలు ఉత్పాదక యూనిట్లు స్థాపించి ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని రాష్ట్ర అబ్కారీ, భూగర్భగనుల శాఖ మరియు జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా శనివారం స్థానిక పెంటకోట కన్వెన్షను హాలు నందు మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి మహిళా దినోత్సవ కార్యక్రమానికి శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర, పార్లమెంటుసభ్యులు సి.ఎం. రమేష్, జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, శాసనసభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మహిళలు వారి హక్కులు కోసం అనేక పోరాటాలు, త్యాగాలు అనంతరం 1911 మార్చి 8వ తేదీన మహిళా దినోత్సవంగా సాధించుకున్నారని తెలిపారు. 2025 సంత్సరానికి 'మహిళలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు, సమాన పదవులు' థీమ్ గా మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటిలో కుటుంబాన్ని తీర్చిదిద్దేది మహిళేనని ఆయన తెలిపారు. నేటికి అనేక దేశాలలో మహిళలకు సరైన హక్కులు లేవని, కాని అనేక సంవత్సరాల క్రితమే మహిళలకు పురుషులతో పాటు సమాన అవకాశాలు కల్పించాలని, తండ్రి ఆస్తిలో సమాన వాటాతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు కు దక్కుతుందని తెలిపారు. మహిళలకు విద్యాఅవకాశాలు కల్పిస్తూ దేశంలోనే మొదటిసారిగా మహిళలకు ప్రత్యేకంగా పద్మావతి మహిళా కళాశాలను ఏర్పాటు చేసిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందని తెలిపారు. ఆయన స్ఫూర్తిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళల ఆర్థిక స్వావలంబనకు స్వయంశక్తి సంఘాలను దేశంలోనే తొలిసారిగా ఏర్పాటుచేయడం జరిగిందని, నేడు రాష్ట్రంలో సుమారు 9 లక్షల స్వయం సహాయక సంఘాలు కోటి మూడు లక్షల మంది సభ్యులతో పనిచేస్తున్నాయని తెలిపారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకంతో ఉపాధిపొందడమే కాకుండా యూనిట్లు ఏర్పాటుచేసి ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నారు. యూనిట్లు స్థాపనకు జిల్లాలో కోడూరు వద్ద 30 ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని, ఎవరైనా యూనిట్లు స్థాపనకు ముందుకు వస్తే వారికి రటన్ టాటా ఇన్నొవేషను వారిచే శిక్షణ అందించి, వారికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. నేడు ప్రభుత్వం మహిళలకు అన్నివిధాలా తోడ్పాటునందిస్తున్నదని ప్రతి కుటుంబానికి గ్రూపు ఇన్సూరెన్స్ ద్వారా 25లక్షల రూపాయలు వైద్యసేవలు అందించుటకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. నేడు మహిళలు అన్ని రంగాలలో నాయకత్వం వహిస్తున్నారని, ప్రస్తుతం జిల్లాను విజయపథంలో నడిపించేది మహిళా అధికారులేనని కొనియాడారు. ప్రతి జిల్లా అధికారులు ఇదేవిధంగా పనిచేస్తే రాష్ట్ర అభివృద్ధికి తిరుగుండదన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి స్వయం సహాయం సంఘాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సంఘాలు బలోపేతమై ప్రభుత్వం నుండి సహాయం కోరకుండా ప్రభుత్వానికే అప్పు ఇచ్చే స్థాయికి ఎదగాలని తెలిపారు. తండ్రికి కుమారుడే కాదు కుమార్తె కూడా వారసురాలే అని నిర్ణయించి మహిళలకు సమానహక్కులు కల్పించిన మహామనిషి దివంగత ఎన్.టి.రామారావు గారని, వారితో కలిసి పనిచేయడం తమ పూర్వజన్మ అదృష్టమని తెలిపారు. పార్లమెంటు సభ్యులు సి.ఎం.రమేష్ మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. ప్రతి మహిళ చదువుకోవాలని చదువుకున్న మహిళ ఉన్న కుటుంబం విశ్వవిద్యాలయంతో సమానమన్నారు. నేడు మన జిల్లా మహిళా అధికారుల సారథ్యంలోనే నడుస్తున్నదని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేస్తున్న చట్టసభలలో 33శాతం మహిళా రిజర్వేషను బిల్లుతో రానున్న కాలంలో దేశంలో పార్లమెంటులో 250 మంది, శాసనసభలలో 1500 మంది మహిళా ప్రతినిధులు ఎన్నిక కానున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ మహిళలకు సమాన హక్కులు, సమాన వేతనం కొరకు ఎన్నో పోరాటాలు చేసి మహిళల సమాన హక్కులు సాధించుకున్నామని, అందుకు గుర్తుగా అదే స్ఫూర్తిని కొనసాగించుటకు ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన మహిళలు సమావేశమై మహిళా హక్కులు సాధనకై చర్చించుకోవాలని, మహిళలకు అవగాహన కల్పించాలని తెలిపారు. స్త్రీ పుట్టుకతోనే బలమైనదని, స్త్రీ అద్భుతాలు సృష్టించగలదని, ప్రతి స్త్రీ తనపైన నమ్మకంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టరు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్.పి. తుహిన్ తుహిన్ సిన్హా మాట్లాడుతూ పోలీసుశాఖలో మహిళా ఉద్యోగులు పురుషులతో సమానంగా పనిచేస్తున్నారని, వారికి ఏ మాత్రం తీసిపోని రీతిలో నిరంతరం సేవలు అందిస్తున్నారని తెలిపారు. మహిళల రక్షణకు పోలీసుశాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని, మహిళలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే 112 నంబరుకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు, కొణతాల రామకృష్ణ, వివిధ కార్పోరేషన్ల చైర్మన్‌లు బత్తుల తాతయ్యబాబు, పీలా గోవింద, ఎమ్. సురేంద్ర, ప్రగడ నాగేశ్వరరావు, పి.వి.జి. కుమార్, జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా, జిల్లా గ్రామీణాభివృధి సంస్థ ప్రోజెక్టు డెరెక్టరు కె. శచీదేవి, మహిళా, శిశు సంక్షేమశాఖ ప్రోజెక్టు డైరెక్టరు కె.అనంతలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధ్యులకు నోటీసులు జారీ చేయాలి

7వ పేజీ తరువాయి....

వేసవి నాటికి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. వేసవిలో పర్యాటకులు తాకిడి అధికంగా ఉంటుందని కనుక మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలని సూచించారు. కైలాసగిరి ప్రవేశ ద్వారం వద్ద కొండ పై ఉన్న అన్ని అంశాలతో కూడిన మ్యాప్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కైలాసగిరి పై మరిన్ని అడ్వంచర్ జోన్ లు ఏర్పాటుకు మరియు కైలాసగిరి కొండపై రాకపోకలు సాగించేందుకు డబుల్ డెక్కర్ బస్సులు త్వరలో ప్రవేశపెట్టేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఇంజినీరింగ్ అధికారులని ఆదేశించారు.తెన్నేటి పార్క్ వద్ద కొత్త గా జిప్ లైనర్, స్కై డైవింగ్ ఏర్పాటు కి కూడా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం హెల్త్ అరేనా వాకింగ్ ట్రాక్ ను సందర్శించారు. అక్కడ మరుగుదొడ్లకు, పాడైన వ్యాయామ పరికరాలుకు సత్వరమే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. వాకర్స్ తో మాట్లాడి అక్కడ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కమిషనర్ కె రమేష్, కార్యదర్శి మురళీ కృష్ణ , పర్యవేక్షక ఇంజినీర్ భవాని శంకర్, కార్యనిర్వాహక ఇంజనీర్లు రామరాజు, దుర్గా ప్రసాద్, ఇతర విభాగ అధికారులు పాల్గొన్నారు.

## రుషికొండ బీచ్‌లో బ్లూ ఫ్లాగ్ ఎగురవేస్తాం

విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త

రుషికొండ బీచ్‌లో ప్రతిష్టాత్మకమైన బ్లూ ఫ్లాగ్ మళ్లీ ఎగురవేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. శనివారం బీచ్ ను సందర్శించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశంలో బ్లూ ఫ్లాగ్ గుర్తింపు గల బీచ్‌లు పది ఉండగా, రాష్ట్రంలో రుషికొండ బీచ్‌కు మాత్రమే ఆ సర్టిఫికేషన్ ఉందన్నారు. బ్లూ ఫ్లాగ్ గుర్తింపునిచ్చే డెన్మార్క్ సంస్థ నిర్దేశించే ప్రమాణాల వల్ల జాతీయ, అంతర్జాతీయ టూరిస్టులు రుషికొండ బీచ్ కు అధిక సంఖ్యలో సందర్శించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ కోసం ప్రతిబంధకంగా ఉన్న సీసీ కెమెరాలు, బాత్ రూంలు, నీటి నాణ్యత, పార్కింగ్, పోలీసింగ్, ట్రాఫిక్, పాత్ వేల మరమ్మతులు, భద్రత తదితర సమస్యలను పరిష్కరించామని వివరించారు. ఈనెల 14న వచ్చే డెన్మార్క్ సంస్థ ప్రతినిధులు ఇక్కడి పరిస్థితులకు సంతృప్తి చెంది, బ్లూ ఫ్లాగ్ ఎగురవేస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. జీవీఎంసీ, వి.ఎం.ఆర్.డి.ఎ., టూరిజం, పోలీసు తదితర విభాగాల సమన్వయంతో రుషికొండ బీచ్‌ను దేశంలోనే నెంబర్ వన్‌గా చేస్తామన్నారు. షాపులపై ఎవరికీ నష్టం కలుగకుండా నిర్ణయం 2014-19లో తాను మంత్రిగా ఉన్నప్పుడు రుషికొండ బీచ్ ఫ్రంట్ అభివృద్ధి కోసం అక్కడున్న 44 షాపుల వారికి ప్రత్యామ్నాయంగా షాపులు కేటాయించామని గంటా శ్రీనివాసరావు గుర్తు చేశారు. వీరందరికీ ఉచితంగానే షాపులు కేటాయించామని తెలిపారు. బీచ్‌కు పర్యాటకుల తాకిడి పెరగడంతో ఆ 44 షాపుల సంఖ్య 175కు పెరిగిందని ఆయన చెప్పారు. చాలా షాపుల వాళ్లు కేటాయించిన విస్తీర్ణాన్ని మించి ముందుకు వచ్చి పాత్ వేలను కూడా ఆక్రమించారన్నారు. బ్లూ ఫ్లాగ్ బీచ్ స్థాయికి తగ్గకుండా, షాపుల వారి జీవనోపాధికి నష్టం కలుగకుండా అధికారులతో చర్చించి తొందర్లోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. నిధుల కొరత కారణంగా టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ బీచ్ నిర్వహణకు ఇబ్బంది పడుతున్నందున గతంలో మాదిరిగా నిర్వహణ బాధ్యతలను ప్రైవేట్ ఆపరేటర్‌కు అప్పగించే అవకాశాలను పరిశీలిస్తామని వెల్లడించారు. ప్రభుత్వానికి ఆదాయం తీసుకువచ్చే చర్యలు చేపడతామన్నారు. టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ రీజినల్ డైరక్టర్ జగదీష్, అసిస్టెంట్ మేనేజర్ బసంత్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణ, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, కార్పొరేటర్ నొడగల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయండి..

ఎలమంచిలి, మార్చి8, ప్రభాతవార్త

చరిత్రలో నిలిచిపోయేలా ఈనెల 14వ తేదీన నిర్వహించే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ ముందస్తు పార్టీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. శనివారం కాకినాడలో రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన 14వ తేదీ పిఠాపురంలో నిలబెంచ తలపెట్టిన పైన విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను పార్టీ శ్రేణులతో చర్చించారు. జనసేన పార్టీ అధినేత ఆధ్వర్యంలో ఎంతో అట్టహాసంగా నిర్వహించ తలపెట్టిన ఈ ప్లీనరీలో నిర్వహించే కార్యక్రమాల రూపకల్పన అందరితో చర్చించారు. ఈ సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ,శాసన మండల సభ్యులు, వివిధ కార్పొరేషన్లో చైర్మన్లు పాల్గొన్నారు.

## ౹మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ ధ్యేయం : మంత్రి డోలా

7వ పేజీ తరువాయి....

ఇన్చార్జ్ మంత్రి డోలా శ్రీబాలవీరంజనేయ స్వామి మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు ముఖ్యమంత్రి అయిన తర్వాత మహిళలకు ఆస్తి హక్కును కల్పించారు అని గుర్తు చేశారు. స్థానిక సంస్థలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించారు అని అన్నారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షిస్తున్నారని, మహిళా సంక్షేమం, సాధికారత లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుంది అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నామన్నారు. కూటమి విజయంలో మహిళలు కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. మహిళ సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని తెలిపారు. జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాలమరశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి తోట రత్నం, జిల్లా మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి , మహిళా ప్రధాన కార్యదర్శి గణగళ్ళ సత్య, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ సుజాత, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కురిమిన లీలావతి, విశాఖ దక్షిణ నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు కేదారి లక్ష్మి, భీమిలి మాజీ జెడ్పిటిసి బోరా రాధాకుమారి, ముక్కా ఈశ్వరి, ఈసారపు వెంకటలక్ష్మి తదితరులను మంత్రి బాల వీరాంజనేయ స్వామి గండి బాబ్జి సన్మానించారు.

# మహిళల పట్ల గౌరవ భావంతో మెలగాలి

అరకులోయ, మార్చి 8, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా మహిళ దినోత్సవం పరిష్కరించుకొని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి నేతృత్వంలో, సబ్ ఇన్స్పెక్టర్ గోపాలరావు తమ పోలీసు సిబ్బంది, విద్యార్థినీ తో కలిసి నిర్వహించిన భారీ ర్యాలీ, మానవహారం కార్యక్రమాల్లో సినిమా హీరోలు ఆలీ, శివాజీలు పాల్గొని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలీ, శివాజీలు మాట్లాడుతూ మహిళల పట్ల గౌరవ భావంతో మెలగాలని, ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలన్నారు. మహిళల హక్కుల కోసం పోరాటం చేస్తున్న ప్రతి ఒక్కరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గిరిజన ప్రాంతంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై కొన్ని ఎన్జీవో లు ప్రత్యేకంగా పనిచేస్తున్నాయని, వారందరికీ కూడా ప్రత్యేక మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని చెప్పారు. దేశంలో గంజాయి సాగు జరుగుతుందని, ఇది అంత మంచిది కాదని, దీనిపై గిరిజనులకు ఎటువంటి సంబం ధం లేదన్నారు. మైదాన ప్రాంతం నుండి మాఫియా ఏజెన్సీ ప్రాంతానికి వచ్చి అమాయక గిరిజనులకు మాయమాటలు చెప్పి చెడగొడుతుందన్నారు. గిరిజన సంపదను దోచుకుంటున్న వారందరిపై గిరిజనులు ఏకతాటిపై వచ్చి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. గంజాయి నివారణకు పోలీస్ శాఖ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కాగా దశాబ్ద కాలంగా అరకు నగరంగా మారిపోతుందని, ఇది మంచిది కాదని, గిరిజనుల ఉనికి పోయే ప్రమాదం ఉందని, అందుకు తగ్గట్టుగా ప్రయత్నాలు జరుగుతున్నాయని దీనిని గిరిజనులు అంతా ఖండించాలని సినిమా హీరో శివాజీ అన్నారు. అరకులో ఉన్న ప్రకృతి ప్రపంచంలో మరెక్కడా లేదని, డిసెంబర్ నెల నుండి మార్చి నెల వరకు అరకు అందాలు అద్భుతమని హీరోలు కితాబ్ ఇచ్చారు.

## తల్లిదండ్రులు ఆడ పిల్లలను ప్రోత్సహించాలి

7వ పేజీ తరువాయి....

రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలను అమలు చేస్తున్నాయని, మహిళలు చైతన్యవంతం కావాలని సూచించారు, ప్రతి ఒక్కరూ ఒక్క మహిళనైనా అభివృద్ధి చేయాలననే సంకల్పం చేపట్టాలన్నారు. స్త్రీ ఒక శక్తి మాత్రమె కాదని క్రమశిక్షణకు మారు పేరని కొనియాడారు. 1813 లో ప్రపంచ యుద్ధం తరువాత మహిళలందరూ యుద్ధం వద్దనే నినాదంతో బయటకు వచ్చారని, దానికి గుర్తుగా ప్రతి ఏటా ప్రపంచ వ్యాప్తంగా మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని గుర్తు చేసారు. ఆడ పిల్లను యుక్త వయసు వచ్చాక పెళ్లి చేసి పంపించాలన్న ఆలోచన నుండి ప్రతి ఒక్కరూ బయట పడాలని, వారి రక్షణ భాద్యత సమాజం తీసుకోవాలని సూచించారు. పనిచేసే చోట మహిళా ఉద్యోగులు వేధింపులకు గురైతే మహిళా హెల్ప్ లైన్ 181 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. సఖీ కేంద్రం, వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో సమాజంలో మహిళలు, బాలికలు మానసిక, శారీరక హింసలకు గురైతే వెంటనే సంప్రదించాలని, వారికి అవసరమైన సహకారం లభిస్తుందని చెప్పారు. మహిళాభ్యున్నతి కోసం జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నది అన్నారు. జిల్లా పరిషత్ చైర్ పెర్సన్ జే. సుభద్ర మాట్లాడుతూ, మహిళలను ఎప్పుడూ చిన్న చూపు చూడరాదని, అన్ని రంగాలలో మగవారికి దీటుగా వారు విధులు నిర్వహిస్తున్న విషయం గుర్తించాలని కోరారు. జిల్లా ఎస్పీ సుమిత్ బర్దర్ మాట్లాడుతూ ఏజన్సీలో మావోయిస్టుల కార్యక్రమాలను మహిళలు అధిగమించాలని, వారి వలన ఇబ్బందులుంటే పోలీసు దృష్టికి తీసుకురావాలని వారి పిల్లలను చదువు వైపు దృష్టి మరల్చాలని అయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ, దివంగత మాజీ సి ఏం ఎన్టీర్ సిఏంగా ఉన్నప్పుడు మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పించారన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని పలువురు మహిళలకు ప్రోత్సాహకాలు, పురస్కారాలు అందజేశారు. 790 మంది సభ్యులకు రూ. 5,05,000 లు స్త్రీ నిధి రుణాలు అందజేశారు. 1644 సంఘాలలోని 18,084 మంది సభ్యులకు రూ. 57,89,00,000 లు బ్యాంక్ లింకేజి కల్పించారు. 8 సంఘాలలోని 13 మంది సభ్యులకు 39 లక్షలు ఉన్నతి రుణాలు అందజేశారు. ఐదుగురు మహిళలకు నారీ శక్తి కింద 8,,లక్షలు అందజేశారు. పిఎంజిపి కింద ఇద్దరు మహిళలకు ఐదు లక్షలు అందజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. అదేవిధంగా వివిధ రంగాలలో సేవలు అందించిన సుమారు 90 మంది మహిళలలకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యక్రమాన్ని లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సి ఏం చంద్రబాబు ప్రసంగాన్ని మహిళలు తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డా.అభిషేక్ గౌడ, ఎఎస్పి ధీరజ్, డిఆర్ఓ కే. పద్మలత,తహశీల్దార్ త్రినాదనాయడు,ఐసిడిఎస్ పిడి ఎన్. సూర్య లక్ష్మి, ట్రైకార్ సభ్యులు, లీడ్ బ్యాంకు మేనేజర్ మోతు నాయుడు, స్థానిక ఎంపిటిసి, సర్పంచ్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పోలీసులకు ప్రతిభా పురస్కారాలు

7వ పేజీ తరువాయి....

ఎంపీ సీ.ఎం.రమేష్, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్‌బాబు, ఇతర ప్రజా ప్రతినిధులు, పోలీస్ అధికారులకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా నాయకత్వంలో విశేష సేవలు అందించిన 8 మంది మహిళా పోలీసులకు "ప్రతిభా పురస్కారాలు" ప్రధానం చేయడం గర్వకారణంగా ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. వీరిలో నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.రేవతమ్మ, అనకాపల్లి టౌన్ ఏఎస్సై ఆర్.లత, అచ్యుతాపురం పిసి బి.లక్ష్మి, రాంబిల్లి పిసి డి.సౌజన్య, కసింకోట పిసి బి.జయలక్ష్మి, నర్సీపట్నం టౌన్ పిసి ఎస్.జ్యోతి శ్రీ, పి.సి.ఆర్ పిసిలు జి.వి.సంధ్య, ఏ.రామలక్ష్మి ఉన్నారు. ఈ వేడుకలో మాట్లాడిన అధికారులు, ప్రజా ప్రతినిధులు మహిళా సాధికారితను ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసించారు. మహిళా పోలీసుల సేవలను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత మంది మహిళలు పోలీస్ విభాగంలో చేరి సమాజ సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి : ఎమ్మెల్యే వంశీకృష్ణ

7వ పేజీ తరువాయి....

దేశాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వం త్వరలో తల్లికి వందనం కార్యక్రమం ద్వారా మహిళలకు అండగా నిలవనుందని చెప్పారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా వెళ్తుందని పేర్కొన్నారు. అలాగే భారత మూలాలు ఉన్న సునీతా విలియమ్స్ నాసా ద్వారా అంతరిక్షంలో కి వెళ్లి కొన్ని నెలలు కావస్తుందని, ఆమె క్షేమంగా భూమికి తిరిగి రావాలని అభిలషించారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతీ ఏడాది క్రమం తప్పకుండా డా.కందుల నాగరాజు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు.ఈ సందర్భంగా ఆయన ఎన్నో మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని చెప్పారు. భవిష్యత్‌లో ఆయన ఆధ్వర్యంలో మరిన్ని మంచి కార్యక్రమాలు జరగాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో 33వ వార్డు కార్పొరేటర్ భీశెట్టి వసంత లక్ష్మి, 30 వార్డు ప్రెసిడెంట్ యజ్ఞేశ్వరి, జనసేన సీనియర్ నాయకురాలు నాగలక్ష్మి, నారా అమ్మాజీ, ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి రూపా, నారా నాగేశ్వరరావు, గోపాలపట్నం క్రైమ్ ఎస్సై గోవిందమ్మ, టూ టౌన్ ఏ ఎస్సై కాంతం, టూ టౌన్ పోలీసులు, మహిళా పోలీసులు బిజెపి నాయకులు శాలివాహన్, కందుల రాజశేఖర్, జనసేన ఇంచార్జ్‌లు లక్ష్మీ, రూపా, 39వ వార్డు ప్రెసిడెంట్ మైలపల్లి చిన్న, 32వ వార్డు జనసేన పార్టీ యువ నాయకులు కందుల బద్రీనాథ్, కందుల కేదార్నాథ్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే 42 వార్డులో సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో ఆవరణలో తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్కిరెడ్డి జగదీష్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో ఎమ్మెల్యే కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన చేతుల 100 మంది మహిళలకు చీరలు, స్వీట్స్, మెమొంటోని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు. 41వ వార్డులో జనసేన పార్టీ వీర మహిళలు సునీత, ఆశ, జెస్సీ, దేవి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు మహిళలను సన్మానించారు. అనంతరం వందమంది మహిళలకు బాక్సులును ఎమ్మెల్యే వంశీ చేతుల మీదుగా అందజేశారు. 27 వార్డులో జనసేన పార్టీ వీర మహిళ లలిత ఆధ్వర్యంలో కుమ్మరి వీధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు మహిళలకు మహిళలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ వార్డు అధ్యక్షులు చంటి, కూటమి శ్రేణులు నాయకులు పాల్గొన్నారు.

## మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్లో ఘనంగా జరిగిన మహిళల దినోత్సవం వేడుకలు

విశాఖపట్నం, మార్చి 8, ప్రభాతవార్త



మహిళలు జీవితంలోని ప్రతి గోళంలో సమానత్వానికి అర్హులు అన్నారు డా. డి రాధ, హెచ్.ఓ.డి, ఎ.ఐ డి.ఎస్, సత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్. శనివారం మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్లో జరిగిన మహిళల దినోత్సవ వేడుకలలో ప్రసంగిస్తూ ఆమె మహిళల దినోత్సవాన్ని జెండర్ సమానత్వం మరియు మహిళల శక్తివంతతను ప్రోత్సహించడానికి జరుపుకుంటామని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళల దినోత్సవం పరిభాష్యం చేసి, మహిళలు సమాజంలో పూర్తి భాగస్వామ్యంగా ఉండేందుకు అవసరమైన కార్యక్రమాలపై అవగాహన పెంచాలని చెప్పారు. ఈ సందర్భంగా, దేశంలో మహిళలు పురుషుల్తో సమానంగా దేశాభివృద్ధిలో పాత్ర పోషిస్తున్నారని ఆమె అభిప్రాయపడ్డారు. స్టార్ట్ అప్స్లో మహిళలకు చాలామంచి అవకాశాలు ఉన్నాయని ఆమె సూచించారు. "ప్రతి తల్లి, తండ్రులు తమ పిల్లలలో జెండర్ విలువలు, గౌరవం గురించి చిన్న వయస్సులోనే అవగాహన కల్పించాలి," అన్నారు డా.కె.యామున, హెచ్.ఓ.డి., జనరల్ స్టడీస్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్, శ్రీకాకుళం. మహిళా సాధికారతలో గొప్ప పాత్ర పోషించిన సావిత్రిబాయి ఫులే, సరోజిని నాయుడు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వంటి గొప్ప నాయకులను ఆమె గుర్తు చేసుకున్నారు. మహిళా సాధికారత కోసం వివిధ సంక్షేమ పథకాలను రూపొందించినందుకు ఆమె భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి మహిళను శక్తివంతం చేయడం: సమానత్వం, పురోగతి, చేరిక 'అనేది మహిళల దినోత్సవానికి ఇతివృత్తంగా వరదా రవి కుమార్, సెంట్రల్ మేనేజర్, తన ప్రారంభ ఉద్బోధనలో చెప్పారు. మహిళల శక్తివంతత అనేది మహిళలు నాయకత్వ స్థితులలో పెరుగుదల, విద్య మరియు ఆరోగ్య సేవలకు ప్రాప్యతను మాత్రమే కాదు. ఇది ఒక సమానత్వం, న్యాయపరమైన సమాజాన్ని సృష్టించడం, అందులో మహిళలు విలువను, గౌరవాన్ని అనుభవించి, తమ సామర్థ్యాన్ని సంపూర్ణంగా వాడుకునే అవకాశాలను పొందగలగడం గురించి అన్నారు. ఈ సందర్భంగా, మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ మహిళలకు ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. గృహిణులు, పని చేసే మహిళలు మరియు విద్యార్థుల కోసం సాఫ్ట్వేర్ కోర్సులపై అద్భుతమైన డిస్కౌంట్లు అందిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెబ్సైట్ ద్వారా లేదా ద్వారకానగర్ శాఖకు వెళ్లి ఈ ఆఫర్ని వినియోగించుకోవచ్చని తెలియజేశారు. వారందరికీ మహిళల దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తూ, ప్రపంచాన్ని కాంతిమంతం చేసే మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు

## సెమిస్టర్ ఫలితాల్లో గాయత్రి డిగ్రీ కాలేజ్ విద్యార్థుల ప్రతిభ

ఆనందపురం, మార్చి8, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయం విడుదల చేసిన 3, 5వ సెమిస్టర్ల ఫలితాల్లో ఆనందపురం గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రధానాచార్యులు దుక్క అప్పలరాజు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో కళాశాల డైరెక్టర్ బెల్లం రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల నిరంతర అభ్యసన ద్వారా మంచి మార్కులను సాధించవచ్చన్నారు. విద్యా నైపుణ్యాలతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలంటే డిగ్రీ స్థాయి నుంచి సబ్జెక్ట్ పై నిరంతర సాధన అవసరమన్నారు. సందర్భంగా 3వ సెమిస్టర్ లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించిన కడియం దేవి( బిఏస్సి ), కొట్యాడ రమ్య (బిఏస్సి ), లంక విష్ణు కుమార్ లను అభినందించారు. 5వ సెమిస్టర్ లో తమ్మిన గణేష్ , బూర్ల సాయి లక్ష్మి, దుక్క పావని లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి సునీత, టి పద్మ, సూర్యకుమారి, బంటుబిల్లి సత్యనారాయణ, తాతారావు, అఖిల, ఈశ్వరరావు, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## అవంతిలో ఘనంగా నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలు

తగరపువలస, మార్చి 8, ప్రభాతవార్త



అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా దినోత్సవ వేడుకలను కార్యక్రమానికి విచ్చేసిన అతిథులతో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించినారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో మహిళలు సాధించిన విజయాలకు గుర్తుగా వారిని గౌరవించడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటాం. ఈ సంవత్సరము ఎక్సలేటరీ ఏక్షన్ ఆఫ్ ది ఇయర్‌గా మహిళా దినోత్సవం పేర్కొన్నారు. బ్రహ్మకుమారీస్ సిస్టర్ మాధురి మాట్లాడుతూ ప్రతి మహిళా తనను తాను గౌరవించుకోవాలి, సమాజములో అందరి పట్ల మంచి అభిప్రాయము కలిగి ఉండాలని, ప్రతి రోజు సంతోషముతో గడపాలని, యోగా, ధ్యానము వలన ఆరోగ్యవంతముగా జీవించగలమని తెలిపారు. ముఖ్య అతిథిగా లక్ష్మీ ముక్కావిలి, మేనేజింగ్ డైరెక్టర్ పాత్ర ఇండియా బి.పి.ఓ. సర్వీసెస్, మాట్లాడుతూ మహిళలంతా ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని, సవాళ్ళను స్వీకరించాలని అలాగే మహిళలు ఎవరికీ ఏమాత్రము తీసుపోని విధంగా ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. మంచి లక్ష్యాన్ని కలిగి పారిశ్రామిక వేత్తలగా ఎదగాలని, ఎంతో మందికి ఉద్యోగ అవకాశములను కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాక్షించారు. అలాగేఏ. అభిప్రియ, డ్రగ్స్ ఇన్స్పెక్టర్, విశాఖపట్నం మాట్లాడుతూ అనుభవం అనేది సమస్యను ఎలా పరిష్కరించుకోవాలో నేర్పుతుంది. ప్రతి ఒక్క మహిళ కష్టపడే తత్వాన్ని అలవాటు చేసుకొని, చక్కగా చదివి, మంచి ఉద్యగం పొంది కుటుంబ భాద్యతలను కలిగి సమాజములో మంచి పేరు ప్రఖ్యతలు సంపాదించాలని హితవు పలికారు.డాక్టర్ వి.ఎస్ వకుళ గారు, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాదిపతి, జె.ఎన్.టీ.యు- గురజాడ విజయ నగరం మాట్లాడుతూ ప్రతి మహిళకు కుటుంబములో తల్లిదండ్రులు, అన్నదమ్ములు ఆదరణ, రక్షణ ఎంతో అవసరము.హితవు పలికారు. మహిళ అధ్యాపకులు, విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహ ముగా పాల్గొన్నారు. వివిధ ఆటలు పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రశంసా పత్రాలను అందచేశారు. మహిళ అధ్యాపకులు, విద్యార్థినులందరికి అవంతి సంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు, డైరెక్టర్ డా.ఏ.చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.మురళీకృష్ణ, ఫార్మసీ ప్రిన్సిపాల్ డా. ఎమ్.బి.వి. రాజు, డిగ్రీ ప్రిన్సిపాల్ పి. రామకృష్ణ, మహిళా సాధికారికత కో ఆర్డినేటర్లుగా డా.రాజేశ్వరి, ఇందిరా పట్నాయక్, అధ్యాపకులు, పాల్గొన్నారు

## దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

గాజువాక, మార్చి 8, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గాజువాక పాత కర్నవానిపాలెం బిజెపి కార్యాలయంలో కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాలలో నిష్ణాతులైన మహిళలను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. నరసింగరావు మాట్లాడుతూ దేశ ప్రగతిలో మహిళలే కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు.గౌరవ ప్రథమైన రాష్ట్రపతి హోదాలో ద్రౌపది ముర్ము విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. మహిళాభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని తెలిపారు. సన్మానపొందిన వారిలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత కృష్ణవేణి(విద్యారంగం), నిషిత యుగేష్ యాబాజి(కూచిపూడి), రాజనాల పూర్ణ(క్రీడలు),శర్వాని శ్రీనివాసరావు(న్యాయ సేవ),కశిరెడ్డి సుజాత(వైద్య రంగం), కృష్ణవేణి(పౌర సేవ), శిరీష(పత్రికా రంగం)కె.జ్యోతి(సేవా రంగం)కట్టా పద్మ,యువశ్రీ, జీలకర్ర భువనేశ్వరి,ఆర్పీలు ఆదిలక్ష్మి,అనిత,కొంకి వరలక్ష్మీ, శిరీష తదితరులు ఉన్నారు. నాయకులు గూటూరు శంకరరావు,తాతారావు,ప్రకాష్ పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో బి.జె.పి.ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

పద్మనాభం, మార్చి 8, ప్రభాతవార్త



పద్మనాభం జంక్షనులో ఉన్న బి.జె.పి. కార్యాలయంలో శనివారం మండల బి.జె.పి. అధ్యక్షుడు టి.నాగమణి, రూపా కుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బి.జె.పి. నాయకులు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. పలు శాఖలలో ఉద్యోగం పరంగా నిష్ణాతులైన పలువురు మహిళలను వారితో పాటు ఎ.యు. విశ్రాంతి ప్రొఫెసర్ మలయవాని శాలువలతో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించిన మహిళల కోసం ఈ దినోత్సవంను జరుపించు కుంటున్నట్లు వివరించారు. నాయకులు రవికుమార్, పాలూరి కృష్ణారావు, శోమేశ్వరరావు, వెంకటరావు, గౌరి, పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధి కార్యక్రమాల అమలును వేగవంతం చేయాలి

గాజువాక,మార్చి 8,ప్రభాతవార్త



మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చేబడుతున్న విద్య, వైద్యం, ఉపాధి కార్యక్రమా లను మరింత వేగవంతం గా అమలు చేయాలని సెయిం ట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ మహిళలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో కళాశాల కర స్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ కేస్లీన్ ప్రసం గించారు. వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన కళాశాల అధ్యాపకులు అందరినీ యాజమాన్యం ప్రశంస పత్రాలతో సత్కరించింది. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

హోమ్ లోన్ సెంటర్-2 (RACPC-2), ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007. ఫోన్: 0891-2561535. ఇ-మెయిల్: sbi.18241@sbi.co.in

(రూల్-8(1) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి తేది 27.12.2024 నాటికి **రూ.19,92,047/- (అక్షరాల పంతొమ్మిది లక్షల తొంభై రెండు వేల నలభై ఏడు రూపాయలు మాత్రమే)** + తేది 27.12.2024 నుండి ఒప్పందపు రేటు ప్రకారం తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత(లు): శ్రీ. పెంటా రావు పంచదార్ల, తండ్రి: పంచదార్ల మునలయ్య**, డి.నెం: 25-3-11/1, ఆర్ హెచ్ కాలనీ, పెదగంట్యాడ, విశాఖపట్నం-530044, **మరియొక చిరునామా: శ్రీ. పెంటా రావు పంచదార్ల, తండ్రి: పంచదార్ల మునలయ్య**, ఫ్లాట్ నెం. 3, నాల్గవ అంతస్తు, డి. నెం: 31-2-14/74, ఎస్ నెం. 135/3సి, ఫ్లాట్ నెం. 22 & 23, వార్డు నెం. 58, శివ సాయి నగర్, కూర్మన్నపాలెం, గాజువాక మండలం, విశాఖపట్నం వారిని కోరుతూ **తేది.27.12.2024 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది **03.03.2025**న **నిర్మాణాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా తేది 27.12.2024 నాటికి **రూ.19,92,047/- (అక్షరాల పంతొమ్మిది లక్షల తొంభై రెండు వేల నలభై ఏడు రూపాయలు మాత్రమే)** + తేది 27.12.2024 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. ఒకవేళ జమలు ఉన్నచో వాటిని తగ్గింపబడును. చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకొనుటకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు:**

విశాఖపట్నం జిల్లా, గాజువాక సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం, గాజువాక మండలం, కూర్మన్నపాలెం, శివ సాయి నగర్, సర్వే నెం. 135/3సి, ఫ్లాట్ నెం. 22 & 23 నందు 600 చ॥గ॥ లేదా 501.678 చ॥మీ॥ విస్తీర్ణం. **మొత్తం ఆస్తికి హద్దులు మరియు కొలతలు: స్థలం: తూర్పు:** 30 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 30 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర:** ఫ్లాట్ నెం.24, **ఉత్తరం:** సాయి నిత్య-I అపార్ట్‌మెంట్, **కొలతలు:** ఈస్ట్ వింగ్: 60 అ॥ లేదా 18.28 మీ॥, సౌత్ వింగ్: 90 అ॥ లేదా 27.43 మీ॥, వెస్ట్ వింగ్: 60 అ॥ లేదా 18.28 మీ॥, నార్త్ వింగ్: 90 అ॥ లేదా 27.43 మీ॥.

పైన తెలుపబడిన షెడ్యూలు మొత్తం విస్తీర్ణంలో **అవిభాజ్యపు మరియు అనిర్దేశపు స్థలం 39 చ॥గ॥ లేదా 32.609 చ॥మీ॥ వాటాతో సాయి సౌధ, నాల్గవ అంతస్తులోని 990 చ॥అ॥ (అన్ని ఉమ్మడి ఏరియాలు కలుపుకొని)** ఏరియా కలిగిన ఫ్లాట్ నెం. 3 మరియు ఫ్లాట్‌కు హద్దులు: **తూర్పు:** ఉమ్మడి వరండా, **దక్షిణం:** ఫ్లాట్ నెం. 2 ఉమ్మడి గోడ, **పడమర:** ఖాన్యాకాశం, **ఉత్తరం:** ఖాన్యాకాశం.

తేది: 03.03.2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## ప్రచార రథాన్ని ప్రారంభించిన జిల్లా ఇంచార్జి మంత్రి కోల్లు రవీంద్ర



అనకాపల్లి, మార్చి 8, ప్రభాతవార్త

స్థానిక పెంటకోట కన్వెన్షను హాలు నందు నాటు సారా రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సిఎం రమేష్ సమక్షంలో నవోదయం 2.0 ప్రచార రాథాన్ని జెండా ఊపి ప్రారంభించిన అనంతరం గోడ పత్రికలు, కరపత్రికలను జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాను నాటుసారా రహితంగా తీర్చి దిద్దేందుకు గ్రామ గ్రామాన ప్రజల్లో నాటు సారాకు వ్యతిరేకంగా చైతన్యం కలిగించేందుకు ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించనట్లు ఆయన పేర్కొన్నారు. ప్రోహిబిషన్, ఎక్సైజ్ సహాయ కమిషనర్ సుర్జిత్ సింగ్ మాట్లాడుతూ నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లాలో ఇప్పటివరకు 202 నాటుసారా కేసులు నమోదు చేసి, 107 మంది ముద్దాయిలును అరెస్టు చేయడమైనిదని, 1022 లీటర్ల నాటు సారా స్వాధీన పరచుకోవడమైందని, నాటు సారా తయారీ లో ఉపయోగించే 69260 లీటర్ల పులిసిన బెల్లము ఊటను ధ్వసం చేసి, 15289 కేజీల బెల్లమును స్వాధీన పరుచుకున్నామని, 10 వాహనాలును జప్తు చేశామని, అదేవిధంగా 550 మంది పాత నేరస్తులు పై నిఘా ఉంచి వారిపై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ జాహ్నవి, అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి వి.సుదీర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వశక్తితో ఎదగాలి

### మహిళలు కోసం చోడవరంలో కళ్యాణ మండపం : ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు

చోడవరం, మార్చి 8, ప్రభాతవార్త



మహిళా దినోత్సవ వేడుకలు శనివారం చోడవరం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సాయి దేవి కళ్యాణ మండపంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మహిళలు స్వశక్తితో ఎదగాలని దీనికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఎక్కడ జరగని విధంగా చోడవరంలో మహిళా దినోత్సవ వేడుకలు ప్రతీ యేటా ఘనంగా నిర్వహిస్తారని ఇది మహిళలకు గర్వకారణంగా చెప్పవచ్చు అన్నారు. మహిళల కోసం చోడవరం పట్టణంలో ఒక కళ్యాణ మండపం నిర్మించి వారికే వాటి తాళాలు అప్పగిస్తామని, అక్కడే అన్ని సమావేశాలు నిర్వహించుకోవచ్చున్నారుఅనంతరం లక్కీ డిప్ ఎమ్మెల్యే రాజు చేతుల మీదుగా తీసి విజేత జానకీకి ఆయన బహుమతి అందచేశారు. కలగర్ల శేషగిరిరావు, ఎస్వీ మధు, టిఎస్ గుప్తా,శ్రీనాధు శ్రీనివాసరావు, వెలగా నారాయణరావు, మాదవి గణపతి, స్వప్న పలు గ్రామాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలు ఎంపీడీవో ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

## 22కేజీల గంజాయితో ఇద్దరు వ్యక్తుల అరెస్టు

గొలుగొండ, మార్చి 8, ప్రభాతవార్త



అల్లూరు జిల్లా ఏజెన్సీ ప్రాంతం నుండి కృష్ణా దేవి పేట మీదగా 22 కేజీలు గంజాయి అక్రమ రవాణా చేస్తూ ఇద్దరు వ్యక్తులు పట్టు పడ్డారని ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు. శనివారం కేసు వివరాలను వెల్లడించారు. స్థానిక సాయిబాబా ఆలయం వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఏజెన్సీ నుంచి వస్తున్న ఇద్దరు వ్యక్తులు స్కూటీపై 22 కేజీల గంజాయితో పట్టు పడ్డారని అన్నారు. పట్టుబడిన వారిలో అనంతపురం జిల్లాకు చెందిన పి మనోహర్ ఇప్పటికే నాలుగు గంజాయి కేసులో ముద్దాయిగా ఉన్నారని తెలిపారు. వీరితో కనకపాటి రామలింగం పడాల్ లక్కవరపేట చెందినవాడిగా గుర్తించామన్నారు. వీరి వద్దనుండి 22 కేజీలు గంజాయితో పాటు, ఒక స్కూటీ మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. మీరు పై కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించామని ఎస్ఐ పేర్కొన్నారు. తరలిస్తున్న గంజాయి స్కూటీపై తొలి వరకు ప్రయాణించి అక్కడి నుంచి రైల్లో బెంగళూరుకి తరలించేందుకు ప్రయత్నించినట్టు విచారణలో వెల్లడైందన్నారు. పట్టుబడును వారిలో ఇప్పటికే నాలుగు కేసులు నమోదు ఉన్న వ్యక్తి ఉండడం విశేషంగా చెప్పారు. అక్రమ రవాణా నిర్వహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా ఎస్సై అన్నారు.

## ఎమ్మెల్సీ దృష్టికి ఉపాధ్యాయ సమస్యలు



చోడవరం, మార్చి 8, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గం శాసన మండలి సభ్యులు గాదె శ్రీనువాసులు నాయుడు ని చోడవరం మండలం దుడ్డు పాలెం హైస్కూల్ ఉపాధ్యాయుడు, అనకాపల్లి ఏపీ సిపి ఎస్ఇఎ జిల్లా ఆర్థిక కార్యదర్శి, జి సింహాద్రప్పుడు శనివారం కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎస్, మిత్రులకు రావలిసిన బకాయిలు తక్షణమే ఇప్పించండానికి ప్రయత్నిం చాలని కోరారు. ఎందుకు ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు స్పందిస్తూ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలు తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించే అవకాశం ఉందని తెలిపారని సింహాద్రి తెలిపారు.

## గొలుగొండ పోలీస్ స్టేషన్లో మహిళా దినోత్సవం



గొలుగొండ మార్చి 8, ప్రభాతవార్త

మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్‌లను ఎస్ఐ పి రామారావు ఘనంగా సన్మానించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించే విధంగా ప్రస్తుత సమాజంలో అన్ని అవకాశాలు ఉన్నా యన్నారు. మహిళలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. చట్టాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## చోడవరం కోర్టులో మహిళా దినోత్సవ వేడుకలు

చోడవరం, మార్చి 8, ప్రభాతవార్త



చోడవరం కోర్టుల సముదాయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తొమ్మిదవ అదనపు జిల్లా జడ్జి కే రత్నకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళల హక్కులు చట్టాల గురించి సమాజంలో వారి పాత్ర వంటీ పలు విషయాలపై మాట్లాడారు. అలాగే సీనియర్ సివిల్ జడ్జి కే గౌరీ శంకర్, ఫస్ట్ ఏటీఎం ఏ రమేష్, చోడవరం సిఐ పి అప్పల్రాజు, చోడ వరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే దేవిడ్ తదితరులు పాల్గొని మహిళ దినోత్సవ ఆవశ్యకత గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి, మార్చి 8, ప్రభాతవార్త



జిల్లాలో ఎన్నికల కోడ్ ముగిసినందున ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమంను యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయ కృిష్ణన్ తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ప్రజలకు మరింత సమర్థవంతంగా అమలు చేసే నిమిత్తం జిల్లాలోని కలెక్టరు కార్యాలయంతో పాటు, డివిజను, మండల, మున్సిపల్ కార్యాలయాలలో, గ్రామ సచివాలయాలలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించుటకు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. కావున సోమవారం ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు తమ సమీప రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, మండల తహశీల్దార్ మరియు మునిసిపాలిటీ కార్యాలయంలతో పాటు గ్రామ సచివాలయాలలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకొనవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ముస్తాబైన ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయం..

## నేడు అంకురార్పణ, సోమవారం కళ్యాణం..!

నక్కపల్లి, మార్చి 8, ప్రభాతవార్త

ఉత్తరాంధ్రా ఇలవేల్పు శ్రీ ఉపమాక వెంకటేశ్వర వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాలకు ఆలయ ప్రాంగణమంతా రంగురంగుల పువ్వుల అలంకరణ సిద్ధం చేశారు కళ్యాణానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తొమ్మిదో తేదీ ఆదివారం రాత్రి అంకురార్పణతో ప్రారంభమయ్యే ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. టిటిడి దత్తత తీసుకున్ని తరువాత ఒక భాగం అయితే ఈ ఏడాది రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత టిటిడి అధికారులతో చర్చించి చైర్మన్ దృష్టికి తీసుకెళ్లి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఒక అడుగు ముందుకు వేయడం అన్ని ఏర్పాట్లు చక చక జరిగాయి. అంగరంగ వైభవంగా అడుగుతున్న ఉత్సవాలను జయప్రదంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు తిరుమల తిరుపతి దేవస్థానం ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సూచకలు ఇస్తు పెద్దఎత్తున ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాలను చూసేందుకు ఏడు కొండల స్వామిని దర్శంచుకోనేం దుకు భక్తుల రాక మొదలైంది. ఇది ఒక భాగమైతే టిటిడి అధికారులు ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో భక్తుల కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లను క్యూలైన్లను ఏర్పాటు చేశారు. కనీ విని ఎరుగని రీతిలో ఈ ఏడాది లక్షలాదిగా భక్తులు తరలివస్తారని ఉద్దేశంతో అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేశారు. ఇది ఉపమాక వెంకన్న ఆలయమేనంటూ చేసిన ఏర్పాటుపై పెద్దఎత్తున చర్చించుకుంటున్నారు ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలు చూడముచ్చటగా కన్పిస్తుంది. ప్రధానంగా కన్నులారా కళ్యాణాన్ని చూసేందుకు భక్తులకు టిటిడి అధికారులు ఆలయం వద్దన్న కళ్యాణా వేదిక ఏర్పాటు చేయడంతో వేలాదిమంది భక్తులు కుర్చీల్లో కూర్చొని చూసేందుకు చేసిన ఏర్పాట్లు సంతోషం కలిగిస్తుంది. టిటిడి వాస్తు ప్రకారం తూర్పు భాగంలో ఏర్పాటు చేసిన కళ్యాణ వేదిక కడు రమణీయంగా కన్పిస్తుంది. ప్రధానంగా స్వామి వారిని భక్తులకు అత్యంత దగ్గరగా చేయాలని లక్ష్యంతో చేసిన ఏర్పాట్లు చూసే వారిని ఎంతో మంత్రముగ్ధలను చేస్తుంది.

### విజయవంతానికి సహకరించండి టిటిడి అధికారులు..

రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత సారధ్యంలో టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వామి వారి కళ్యాణానికి ఉత్తరాంధ్రా భక్తులు విజయవంతంగా జరిగేటకు సహకరించాలని ఆలయ అధికారులతో పాటు ఉత్సవానికి సంబంధించిన బాధ్యులుగా ఉన్నవారు కోరారు. ఉత్సవాలకు సంబంధించి రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత పలుదపాలుగా సమీక్ష నిర్వహించారు. చేసిన ఏర్పాట్లును ఒక్కసారి పరిశీలించారు. ఈ మేరకు స్వామి వారి రధాన్ని ఒక్కసారిగా పరిశీలించడంతోపాటు రథం తిరిగే మాడవీధుల్లో హెటిరో చైర్మన్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి సుమారు 30 లక్షలు ఖర్చు చేసి సిసి రోడ్ నిర్మాణం చేయడంతో మరింతగా భక్తుల్లో సంతోషం కనిపిస్తుంది. వీధుల్లో తిరిగే విధానంపై స్థానికలతో ముందుగా చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామి వారిని ఎటువంటి ఇబ్బందులు లేకుండా నేరుగా దర్శంచుకొని వెళ్లేవిధంగా ఏర్పాట్లు వేయడం జరిగిందని టిటిడి



ఆదేశాలు మేరకు రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లు చేశామని చెప్పారు. సుమారు మూడు లక్షల మంద భక్తులు వస్తారని అందుకు అనుగుణంగా ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా ఏర్పాట్ల పూర్తిగా చేయడం జరిగిందని చెప్పారు. స్వామివారి ప్రసాదాలు దగ్గర అన్ని ఏర్పాట్లు దాదాపు పూర్తి చేయడం జరగిందని చెప్పారు. ఐదురోజులు పాటు జరిగే కార్యక్రమాలకు సబందించిన అన్ని ఏర్పాట్లు భక్తులకు అనుగుణంగా ఏర్పాట్లు చేశామని నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తూ చర్యలుంటాయని వారు చెప్పారు. చేరుకున్న బందోబస్తు –ఉపమాక వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాలకు సంబంధించి బందోబస్తు ఇప్పటికే చేరుకుంది ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. సుమారు 500 మంది పోలీసులు ఆలయానికి చేరుకున్నారు. ఈమేరకు ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాసరావు పర్యవేక్షణలో సీఐకే. కుమార్ స్వామి ఉత్సవాలకు సంబంధించిన పోలీసులు విధులు ఎలా నిర్వహించాలో వివరించారు. భక్తుల వాహనాలు కోసం ఆలయం చుట్టు ప్రాంతంలో ఉన్న నాలుగు మార్గాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని మనబాలవానిపాలెం ప్రత్యేక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు, జాతి రథం నుంచి ఉపమాక మీదుగా వచ్చేవారు నూకాలమ్మ గుడి వద్ద పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సాధారణ దర్శనం, టిక్కెట్టు దర్శనం రెండు బాగాల్లో ఏర్పాట్లు చేశారు. గుడి ప్రాంతాల్లో వాహనాలు నిలుపుకొనేందుకు అవకాశం లేదని వాహనదారులు సహకరించాలని కోరారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో అడుగు పెట్టిన దగ్గర నుంచి దర్శనం జరగందని ఈ విషయాన్ని గమనించి భక్తులకు తెలియచేయాలని చెప్పారు. కళ్యాణోత్సవం రోజుతో పాటు మిగతా నాలుగు రోజులు వాహనాలు రాకపోకలు విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని దీన్ని వాహనదారులకు తెలియచేయాలని సిబ్బందికి సూచించారు. ఆయనతో పాటు సీఐ ఎల్ రామకృష్ణ, జి. అప్పన్న, ఎస్ఐ సన్నిబాబులు ఉన్నారు.

### రంగురంగుల పువ్వుల అలంకరణం..

ఆలయ గోపురాలు, గరుడాద్రి పర్వత్వంపై భారీ విద్యుత్ దీపాలకరణ ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఒక కొండ దిగువన ఆలయంలో ధ్వజస్తంభం లేదా సంక్షేపం ఆలయ పరిసరాల్లో రంగు రంగుల పూలతో అంంకరించాడు. సుగంధ ద్రవ్యాల సువాసనలు భక్తులు ఆస్వాదించే విధంగా రక్షాకా స్తంభం పూర్తి అలంకరలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ముఖ్యంగా స్వామివారిని భక్తులు ఎంతో క్రమశిక్షణతో దర్శించుకొనేందుకు ఆలయ వరసరాల్లో ఎంతో ప్రశాంత వాతావరణం కనిపించటట్టు ఏర్పాటు చేశారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు ఆలయ పరిసరాల్లో ఏర్పాటుచేసిన తాత్కాలిక శిబిరాల్లో సేద తీరే విధంగా ఏర్పాట్లు చేశారు. స్వామివారి దర్శనంతోపాలు తలనీరాలు వీటికి లడ్డూ విక్రయశాలల వద్ద క్యూలైన్లు ఏర్పాటు చేశారు. కొండపైకి వెళ్లే మార్గంలో క్యూలైన్లు ఏర్పాటు చేశారు. గోవిందుని నామస్మరణతో ఉపమాక గ్రామం అంతా మారుమోగుతుంది. ఎన్నడు లేనివిధంగా స్వామి వారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అటు టిటిడి ఇటు రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ముందుకు రావడంతో గ్రామంతో పాటు నక్కపల్లి గ్రామం వరకు ఏర్పాటు చేసిన స్పీకర్లు భక్తులను మంత్రముగ్ధులను చేస్తుంది. ఉపమాక వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాలకు పాయకరావుపేట ఎమ్మెల్యే, రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత స్వామివారికి సోమవారం ఉదయం పట్టు వస్త్రాలు సమర్పిం చనున్నారు, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ తోపాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ,జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా రానున్నట్లు తెలిసింది.! వీరితో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు ఉప్మాక రానున్నారు. ప్రత్యేక షెడ్లు, భద్రత చర్యలు తీసుకున్నారు. పదోవ తేదీ అర్ధ రాత్రి 12 గంటల 45 నిమిషాల మధ్య జరిగే స్వామి కళ్యాణానికి సంబంధించి టిటిడి నుంచి వచ్చిన సేవకులు, అధికారులు ఇప్పటికే చేరుకున్నారు. అద్దంలో భక్తులు చూసే విధంగా ఉపమాక క్షేత్రాన్ని తీర్చిదిద్దారు. స్వామివారిని ఉభయనాంచారులను వైదూర్య, పచ్చులు, కెంపు, ముత్యాలు బంగారు ఆభరణాలతో చూడముచ్చటగా అలంకరించి ప్రత్యేక పూలమాలలతో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చే విధంగా ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే టీటీడీ స్వామి ఆలయం నుంచి లడ్డూ ప్రసాదం ఆలయానికి తీసుకొచ్చినట్లు తెలిసింది. రాష్ట్ర హెూమ్ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనలు అనుసరించి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా ఉండేటట్లు జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, అందరు పెద్ద ఎత్తున ఉత్సవాలు విజయవంతంపై దృష్టి పెట్టారు.

## శృంగవరం శ్రీలక్ష్మీప్రసన్న ఫుడ్ ప్రొడక్ట్స్ పరిశ్రమ వద్ద ఘనంగా మహిళా దినోత్సవం



నర్సీపట్నం(నాతవరం),మార్చి 08,ప్రభాతవార్త

నాతవరం మండలం శృంగవరం శ్రీలక్ష్మీప్రసన్న ఫుడ్ ప్రొడక్ట్స్ అధినేత, టీడీపీ సీనియర్ నాయకులు వెలగా వెంకట గంగాధర రంగనాయకులు, టీడీపీ యువనేత వెలగా వెంకటకృష్ణారావు ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర, తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్య నారాయణ, టీడీపీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ కోటనందూరు మాజీ ఎంపీపీ దొంతు లూరు చిరంజీవి రాజు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. సూర్యచంద్ర మాట్లాడుతూ ఈ ఫుడ్ ప్రొడక్ట్స్ పరిశ్రమ వల్ల నాతవరం మండలానికి చెందిన సుమారు 500 మంది మహిళలు ఉపాధి పొందుతు న్నారన్నారు. 22 ఏళ్ల నుంచి ఈ ప్రాంతంలో గల మహిళలకు ఉపాధి ఇస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ ప్రాంతంలో మహిళా దినోత్సవం జరుపుకోవడం హర్షణీయమని చెప్పారు.

## సమాజంలో తలెత్తుకొని జీవించే రంగమేదైనా రాణింపే గుర్తింపు



వి.ఆర్.పురం,మార్చి 8,ప్రభాతవార్త

సమాజంలో గర్వంగా తల ఎత్తుకొని జీవించే రంగం ఏదైనప్పటికి, అందులో రాణింపే మహిళలకు శాశ్వతమైన గుర్తింపని, ఎంపిపి కారం లక్ష్మి, యుటిఎఫ్ సీనియర్ నాయకులు పాయం విజయ, సిఐటియు నాయకులు ముసురు రాజేశ్వరిలు స్పష్టం చేశారు. శనివారం వి.ఆర్.పురం మండల పరిషత్ సమావేశ మందిరంలో, సిఐటియు, యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని, రేఖపల్లి సర్పంచ్ పూనెం.సరోజిని అధ్యక్షతన సభ జరిగింది. సభలో వివిధ రంగాలో పనిచేస్తున్న మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, యుటిఎఫ్ నాయకులు సొడె.నాగేశ్వరావు, నూనె రామకృష్ణ, నూనె జగదీష్, సిపిఎం జిల్లా కార్యాదర్శి వర్గ సభ్యులు, సున్నం రాజులు, ఆ పార్టీ మండల కార్యాదర్శి పులి సంతోష్ కుమార్, ఆ పార్టీ మండల నాయకులు పంకు.సత్తి బాబు, కారం సుందరామయ్య, పొడిఎం.శ్రీరామూర్తి తదితరులు మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పులి. సంతోష్ కుమార్ మాట్లాడారు. మహిళలు జాతి, కుల, మత,సామాజిక,ఆర్థిక వ్యత్యాసాలన్నిమరిచి, ఒకే వేదిక పైకి చేరి పండుగలా వేడుక జరుపుకునే ఏకైక రోజే అంతర్జాతీయ మహిళా దినోత్సవమని ఆయన అన్నారు. ఇందులో భాగంగా విద్యా,ఉద్యోగ, రాజకీయ,కార్మిక, రైతు, కూలి,సామాజిక సేవా లాంటి రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఘనంగా సత్కరించారు. వారి సేవలను వేదిక పై ప్రస్తావించి వారిని కొనియాడారు. కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన మహిళలు వెట్టి లక్ష్మి, కారం బుచ్చమ్మ, సున్నం రంగమ్మ,నూతన పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి..

ఎటపాక, మార్చి 8,ప్రభాతవార్త



మండల కేంద్రాల్లో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మహిళా కమిటీ ఎటపాక వారు ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక సమావేశంలో తహశీల్దార్ కారం సుబ్బారావు మాట్లాడుతూ మహిళా హక్కులు, చట్టాలు వారి అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని, అలాగే మహిళ సాధికారతకు కఠినమైన చట్టాలు తీసుకురావాలని కోరారు. నేటి ఆధునిక సమాజంలో మహిళలు వివక్షతకు, అణచివేతకు గురవుతున్నారని, వారి అభివృద్ధికి ప్రభుత్వాలు రాజకీయంగా పారిశ్రామికంగా అభివృద్ధి సాధించడానికి ప్రభుత్వాలు తోడ్పాటును అందించాలని అన్నారు ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి వివి లక్ష్మీనారాయణ, సరియం రాజులు, ఎంపీపీ కాక కామేశ్వరి, జెడ్పిటిసి ఉబ్బ సుస్మిత, ఎంపీటీసీ పాయం దేవి, రాష్ట్ర ప్రధాకార్యదర్శి కణితి శేఖర్, రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను, మండల అధ్యక్షులు కాక రాజు, మహిళ మండల అధ్యక్షురాలు ఎస్ గంగాభవాని పద్దం పుల్లమ్మ, పాయల తులసి, వేప సున్నిత నూప ఫౌండేషన్ వ్యవస్థాపకులు నూప అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్లకోమా (నీటికాసులు) వారోత్సవాలు

### జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ టి.విశ్వేశ్వర నాయుడు

పాడేరు,మార్చ్8,ప్రభాతవార్త

జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఏటా నిర్వహించే గ్లకోమా (నీటికాసులు) వారోత్సవాలు ఈ నెల 9వ తేదీ నుండి 15 తేదీ వరకు జరగనున్నాయని జిల్లా అంధత్వ నివారణ సంస్థ, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ టి. విశ్వేశ్వర నాయుడు ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ వారం రోజుల్లో ప్రతి రోజూ ఉదయం 9 గంటలు నుండి పాడేరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, అరకుఏరియాఆసుపత్రి ,రంపచోడవరంఏరియా ఆసుపత్రి లో ప్రత్యేక గ్లకోమా స్క్రీనింగ్ నేత్ర వైద్యుల పర్యవేక్షణలో తనిఖీలు చేయబడునని ఈ అవకాశాన్ని ప్రజలు ముఖ్యంగా రక్తపోటు,మధుమేహం మరియు కళ్లద్దాలు వాడుతున్న 40 సం.దాటిన వయస్సు వారు గ్లకోమా పరీక్షలు చేయించుకోవాలనీ డా.విశ్వేశ్వర నాయుడు కోరారు.ఇవి కాకుండా జిల్లా గ్రామీణ ప్రాంతాలలో పారామెడికల్ సిబ్బంది చే గ్లకోమా అవగాహన కార్యమాలు నిర్వహించుట జరుగుతుందనీ డా.విశ్వేశ్వర నాయుడు తెలియజేసారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

ఎటపాక, మార్చి 8, ప్రభాతవార్త



మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో స్థానిక సర్పంచ్ కోర్సా భద్రమ్మ, పుట్టి రమాదేవి,అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల మహిళా విభాగ కమిటీ సభ్యులు ఎంపిటీసీ పాయం దేవి, మాజీ ఎంపీపీ పండా రమాదేవి, ఎంపిటీసీ పెనుబల్లి కృష్ణకుమారి, తెలుగుదేశం పార్టీ ఎటపాక మండలం మహిళా నాయకురాలు పునుగుపాటి స్రవంతి, తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల మహిళ బీసీ సెల్ ఉపాధ్యక్షురాలు టేకుమల్ల రూప దేవి, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలి, మహిళా సాధికారత ద్వారానే సాంఘిక,ఆర్థిక స్వావలంబన సాధ్యం. అవుతుందని, అన్నారు దేశంలో రోజు రోజుకీ మహిళలపై జరుగుతున్నటువంటి దాడులను కేంద్ర ,రాష్ట్ర ,ప్రభుత్వాలు మహిళలకు రక్షణగా బలమైన చట్టాలు అమలు చెయ్యాలని, ప్రభుత్వాలు,మహిళలను ఉద్యోగ, విద్య , ఆర్థికంగా, రాజకీయంగా, అన్ని రంగాలలో స్థిరపడే విధంగా కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు చూడాలని మనవి చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు. తెలియజేస్తూ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి జయమ్మ పుట్టి దివ్య, చింత సంధ్య,తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు, మాణిక్యాల వీరాస్వామి, కొరసారాజు, తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా రహిత ఆంధ్రప్రదేశ్‌ని నిర్మిద్దాం..

### చింతపల్లి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జె.కూర్మారావు

చింతపల్లి మార్చి 8 ప్రభాతవార్త




నాటు సారా రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని చింతపల్లి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జె.కూర్మారావు తెలిపారు. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా శనివారం చింతపల్లి, జీకే వీధి మండలాల్లోని లంబసింగి, అసరాడ గ్రామాలలో సభలు ఏర్పాటు చేసి గ్రామస్తులకు కళాజాత కార్యక్రమం ద్వారా నాటు సారకు వ్యతిరేకంగా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. నాటు సారా తయారుచేసిన విక్రయాలు సాగించిన ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. నాటు సారా సంబంధిత ఫిర్యాదుల కొరకు 14405 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వవచ్చును అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను నాటు సారా రహితంగా తయారు చేసేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నవోద యం 2.0 కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలందరూ సహకరించాలని అన్నారు. నాటు సార తాగడం, తయారు చేయడం, విక్రయించడం వాటి వల్ల కలిగే చెడు ప్రభావాలు పై కళాజాత బృందం ద్వారా అవగాహన కలిగించడం జరిగిందన్నారు. చింతపల్లి ఎక్సైజ్ స్టేషన్లో నమోదు అయిన అక్రమ మద్యానికి సంబంధించి మెగా లోక్ అదాలత్ లో 25 డి పి ఎల్ కేసులను చింతపల్లి ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ న్యాయమూర్తి తీర్పును అనుసరించి నిందితుల నుండి 1,31,358 రూపాయల అపరాధ రుసుమును ప్రభుత్వ ఖాతాలో జమ చేయడం జరిగిందని కూర్మారావు తెలిపారు. డి. రవితేజ, జి. శివ, డి. కుమార్, ఆర్. దేవుళ్ళు నాయుడు, వి .చంద్రరావు, కే. అనంతలక్ష్మి పాల్గొన్నారు.

## మహిళల సాధికారతే దేశ పురోగతి

### మాజీ మంత్రి, జిసిసి చైర్మన్ కిడారి శ్రవణ్ కుమార్

పాడేరు,మార్చి8,ప్రభాతవార్త:



విశాఖపట్నం గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో గిరిజన సహకార సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కల్పన కుమారీ ఐఏఎస్ అధ్యక్షతన జరిగిన మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిజన సహకార సంస్థ చైర్మన్, మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, "సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం. ప్రతి రంగంలో మహిళలు ముందుకు వస్తూ, విజయాలను సాధిస్తున్న తీరు గర్వించదగినదన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వాలు అనేక విధానాలు అమలు చేస్తున్నాయి. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లి, సమాజ మార్పుకు దారి చూపాలి. యువతకు ఆదర్శంగా నిలవాలి" శ్రావణ్ కుమార్ తెలిపారు. ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మహిళల భద్రత, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మహిళా సాధికారతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని, యువతకు మంచి మార్గదర్శనం ఇవ్వాలని ఆయన సూచించారు. "స్త్రీ శక్తి ఎదిగితే సమాజం ఎదుగుతుంది" అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎండి కల్పన కుమారికి చైర్మన్ శ్రావణ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# మహిళల పట్ల గౌరవ భావంతో మెలగాలి

## గంజాయి వద్దు - భవిష్యత్తు ముద్దు -మహిళా దినోత్సవ ర్యాలీలో సినిమా హీరోలు ఆలీ, శివాజీ

అరకులోయ, మార్చి 8, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లోయలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా మహిళ దినోత్సవం పరిష్కరించుకొని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అరకు లోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి నేతృత్వంలో, సబ్ ఇన్స్పెక్టర్ గోపాలరావు తమ పోలీసు సిబ్బంది, విద్యార్థినీ తో కలిసి నిర్వహించిన భారీ ర్యాలీ, మానవహారం కార్యక్రమాల్లో సినిమా హీరోలు ఆలీ, శివాజీలు పాల్గొని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలీ, శివాజీలు మాట్లాడుతూ మహిళల పట్ల గౌరవ భావంతో మెలగాలని , ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలన్నారు. మహిళల హక్కుల కోసం పోరాటం చేస్తున్న ప్రతి ఒక్కరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గిరిజన ప్రాంతంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై కొన్ని ఎన్జీవోలు ప్రత్యేకంగా పనిచేస్తున్నాయని, వారందరికీ కూడా ప్రత్యేక మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని చెప్పారు. దేశంలో గంజాయి సాగు జరుగుతుందని, ఇది అంత మంచిది కాదని, దీనిపై గిరిజనులకు ఎటువంటి సంబంధం లేదన్నారు. మైదాన ప్రాంతం నుండి మాఫియా ఏజెన్సీ ప్రాంతానికి వచ్చి అమాయక గిరిజనులకు మాయమాటలు చెప్పి చెడగొడుతుం దన్నారు. గిరిజన సంపదను దోచుకుంటున్న వారందరిపై గిరిజనులు ఏకతాటిపై వచ్చి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. గంజాయి నివారణకు పోలీస్ శాఖ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కాగా దశాబ్ద కాలంగా అరకు నగరంగా మారిపోతుందని, ఇది మంచిది కాదని, గిరిజనుల ఉనికి పోయే ప్రమాదం ఉందని, అందుకు తగ్గట్టుగా ప్రయత్నాలు జరుగుతున్నాయని దీనిని గిరిజనులు అంతా ఖండించాలని సినిమా హీరో శివాజీ అన్నారు. అరకు లో ఉన్న ప్రకృతి ప్రపంచంలో మరెక్కడా లేదని , డిసెంబర్ నెల నుండి మార్చి నెల వరకు అరకు అందాలు అద్భుతమని హీరోలు కితాబ్ ఇచ్చారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా మహిళ దినోత్సవం వేడుకలు

పాడేరు,మార్చి8,ప్రభాతవార్త:



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాడేరు ఎమ్మెల్యే, అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. వైసిపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కురుస పార్వతమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, జి.కే వీధి జడ్పీటీసీ కిముడు శివరత్నం ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ పార్టీ హోదాలో ఉన్న మహిళలు హాజరై కేక్ కటింగ్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. హాజరైన మహిళలకు పాడేరు మండల నాయకులు శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమానికి ఉద్దేశించి మహిళలు మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలి.. సమాజంలో గౌరవంగా బ్రతకాలి... మహిళలందరూ ముఖంలో చిరునవ్వు ఉండాలని ఉద్దేశంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక మంచి సంకల్పంతో మహిళలు బాగుంటేనే ఆ కుటుంబం బాగుంటుంది కుటుంబాలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది రాష్ట్రం బాగుంటేనే దేశం కూడా బాగుంటుంది అని గట్టిగా నమ్మి గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కాలంలో మహిళలకు అభ్యున్నతి సాధికారతకు పెద్దపీట వేసి అన్ని రంగాల్లో మా మహిళలను ప్రోత్సహించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు కురుస పార్వతమ్మ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కిల్లో ఊర్వశీ రాణి, ఎంపీటీసీలు:– గిడ్డి విజయలక్ష్మి, చిప్పద మీనా, ముదిలి సుబ్బమ్మ , తూపురు ఎర్రయమ్మ,బి సర్పంచులు వంతాల సీతమ్మ , కిల్లో పరమేశ్వరి, గల్లెలి ఆస్విజ,జీలుగు బోయిన భిమలమ్మ, మాదల రమణమ్మ సీనియర్ నాయకురాలు లకె రత్నబాయి, జి మాడుగుల మండల మహిళా అధ్యక్షురాలు నీలమ్మ, మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొర, సర్పంచులు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చింతూరులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## వేదికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

చింతూరు మార్చి 8 ప్రభాతవార్త



చింతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతూరు తాసిల్దార్ చిరంజీవి, ఐసీసీడీపీఓ విజయ గౌరీ, ఐద్వా నాయకురాలు ముర్రం రంగమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మహిళా సాధికారతపై అనేక అంశాల గురించి మహిళలు మాట్లాడారు. సమాజంలో మహిళలకు సమాన హక్కులు కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మహిళా చట్టాలను గౌరవించాలని, వివక్షత లేని సమాజాన్ని నిర్మించాలని, లైంగిక దాడులు అరికట్టాలని, సమాజంలో మహిళలకు స్వేచ్ఛ కల్పించాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి (116 వ) స్ఫూర్తి సమానత్వంతోనే సమాజాభివృద్ధి జరుగుతుందని, మహిళా హక్కులకై పోరాడుదాం, మహిళా హక్కుల కోసం పోరాటం చేసిన ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమైన రోజు మార్చి 8 అని, అమెరికాలోని న్యూయార్క్ సిటీలో కుట్టుమిషన్ పరిశ్రమలో శ్రామిక మహిళల పై హింస, లైంగిక వేధింపులు, వెట్టి చాకిరి శ్రమ దోపిడీ, నియంత్రణ లేని పనిగంటలు సమస్యలపై 1845 లో పెద్ద ఎత్తున పోరాటం జరిగిందని. ఆ పోరాటంలో మహిళల పై కాల్పులు జరిపితే 146 మంది మహిళలు ప్రాణాలర్పించి, అక్కడ చిందించిన రక్త తర్పణం నుండి పుట్టుకొచ్చిందే మహిళా దినోత్సవం అని తెలిపారు.సమానత్వంతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, మహిళలకు అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తారన్నారు. వ్యవసాయం నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లో స్త్రీలు సమున్నత స్థానాల్లో, విశిష్ట కృషి చేస్తున్నారు. ఉత్పత్తి రంగాల్లో భాగస్వామ్యంతో పాటు సరైన అవకాశాలు ఇస్తేనే మహిళలు అభివృద్ధిని సాధిస్తారు అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. నేటికి చట్ట సభలో మహిళలకు సముచిత స్థానం పాలకులు ఇవ్వడం లేదని అన్నారు. మహిళలు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, శ్రమ దోపిడికి మహిళా గురికాకుండా చూడాలని వక్తలు కోరారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థినిలు ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం తాశీల్దార్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.

# జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

పాడేరు,మార్చి8,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాడేరు అంబేద్కర్ జంక్షన్ నుండి ఆర్.టి.సి కాంప్లెక్స్ వరకు ఐ.టి.డి.ఏ ఉద్యోగులు, ఎన్.జి.ఓలు, ఐ.సి.డి.ఎస్ ఉద్యోగులు, డిగ్రీ కాలేజీ మరియు వివిధ స్కూలు విద్యార్థులు (200 మంది)తో కలసి పాడేరు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో లింగ వివక్షత వద్దు.. ..ఆడపిల్లను అవమానించే కండి.. గౌరవించండి... ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు... ఆడపిల్లలు ధైర్యంగా ముందుకు అడుగు వెయ్యండి.. సమాజం మీ వెనుక ఉంది.... స్త్రీ లేనిదే సమాజం లేదు...అంటూ పెద్దఎత్తున నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్,పాడేరు డి.ఎస్.పి, ఎస్.కె షహబజ్ అహ్మద్, పాడేరు ఇన్స్పెక్టర్ ధీనబంధు, ఎస్.బి ఇన్స్పెక్టర్ బి.అప్పలనాయుడు, దిశ పి.ఎస్, ఎస్.ఐ.శకుంతల పోలీస్ సిబ్బంది,విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉపాధ్యాయులకు పిఆర్టియు సన్మానం



కొయ్యూరు, మార్చి 8, ప్రభాతవార్త

నర్సీపట్నం డివిజన్లో జరిగినటు వంటి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పి ఆర్టియు ఆధ్వర్యంలో మండ లంలోని మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. స్త్రీలందరూ ప్రేమకు, ఓర్పుకు, సహనానికి ప్రతిరూపమని అలాగే ఒక అమ్మగా,ఒక భార్యగా, ఒక అక్కగా, ఒక చెల్లిగా, ఒక నాయకురాలిగా వారు చూపే స్ఫూర్తి ఎంతో ఉన్నత మైనదని స్త్రీ యొక్క గొప్పతనం గూర్చి వక్తలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో నర్సీపట్నం డివిజన్ డిఎస్పి శ్రీనివాసరావు, ఉమ్మడి జిల్లాల కన్వీనర్ గోపీనాథ్ ఆధ్వర్యంలో మండలానికి సంబంధించినటువంటి ఉపాధ్యాయునులు ఎల్. సత్యవేణి, ఎం.సత్యవతి, జె. నాగలక్ష్మి, ఎల్. లావణ్య, టి.చింతామణి, కె.వాసంతి, కె.సత్యవతి, కె.పద్మ కుమారి, ఈశ్వరి, ఎ.పరిమిళ, బి.రమణమ్మ, రాజేశ్వరి, వసంత, ఎల్.నవ్య ఘనంగా సన్మానించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పన కన్నారావు, పిఆర్ టియు మండల అధ్యక్షులు వేంపాటి తలుపులు, జనరల్ సెక్రెటరీ కె.పంతులు, మండల కార్యదర్శి వరహాలుబాబు పాల్గొన్నారు.

# ప్రపంచ వినియోగదారుల వారోత్సవాలు



కొయ్యూరు, మార్చి 8, ప్రభాతవార్త

ప్రపంచ వినియోగదారుల వారోత్సవాలను శనివారం కొయ్యూరు సిహెచ్ స్కూల్ ఆవరణలో నిర్వహించారు. వినియోగదాల హక్కులు, బాధ్యతలు అనే అంశాలపై విద్యార్థులను ఉద్దేశించి చైర్మన్ బూడిద చిట్టిబాబు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క వినియోగదారుడు వినియోగ దారుల చట్టాలపై విద్యార్థి దశనుండే తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిప్యూటీ తాసిల్దార్ అప్పన్న, వీఆర్వో సత్యనారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారత్నం ఆర్గనైజర్ గెమ్మెల ఆనంద్, సభ్యులు వంతల రంగారావు లక్ష్మి, జగ్గారావు, దాసు, రాధా జిల్లా అడ్వైజర్ పనసల చిట్టిబాబు పాల్గొన్నారు. జిల్లా వినియోగదాల సంఘాల చైర్మన్ బూడిద చిట్టిబాబు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు ఈనెల 8 నుండి 15 వరకు అన్ని శాఖల అధికారులతో కలిసి నిర్వహించాలని తెలిపారు.

# మర్రిపాలెంలో "అంతర్జాతీయ మహిళా దినోత్సవం"

కొయ్యూరు మార్చి 8 ప్రభాతవార్త



మండలంలోని మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ కె.సుధ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ మహిళలు నేటి కాలంలో అన్ని రంగాల్లో ముందంజ వేస్తున్నారని, విద్య అనే ఆయుధంతో అడ్డంకులను సమర్ధవంతంగా ఎదుర్కొంటున్నారని, కాబట్టి విద్యార్థులందరూ చదువు పట్ల మరింత శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ వికేటి మహాలక్ష్మి మాట్లాడుతూ –నేటి సమాజంలో మహిళలు ఎన్నో రంగాల్లో ముందంజ వేస్తున్నప్పటికీ, సమాజంలో స్త్రీ పురుష సమానత్వం ఇంకా పూర్తిగా లేదని పేర్కొంటూ, దానికి ఉదాహరణగా నేటి సమాజానికి అద్దం పట్టే సమకాలీన స్త్రీవాద కథానిక సాహిత్యం గురించి వివరించారు. మహిళా సాధికారత సంస్థ కన్వీనర్ పి.మంగమ్మ మాట్లాడుతూ– నేటి కాలంలో స్త్రీలు ఆర్థికంగా బలోపేతులైతేనే సాధికారత సాధించడానికి అవకాశం ఏర్పడుతుందని, కాబట్టి అందరూ విద్య పట్ల శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. వృక్షశాస్త్ర ఉపన్యాసకులు బి. కుమారి మాట్లాడుతూ– మహిళా ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సభ జరగటం ఆనందదాయకమని తెలిపారు. రసాయన శాస్త్ర ఉపన్యాసకులు ఎం. శ్రీవిద్య మాట్లాడుతూ – ఎలాంటి పరిస్థితులు ఎదురైనా పీజీ వరకు చదువు కొనసాగించాలని మహిళల అభ్యున్నతికి ఏకైక సాధనం చదువేనని పిలుపునిచ్చారు. ఆంగ్ల ఉపన్యాస్కులు పుష్ప మాట్లాడుతూ– ఎందరో సంఘసంస్కర్తల కృషి ఫలితంగా స్త్రీలు ఈనాటికి ఇలా అభివృద్ధి చెందారని, దీని కాపాడుకోవాల్సిన అవసరం నేటి యువతరం పై ఉందని అందరూ బాధ్యతతో మెలగాలని తెలిపారు . మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, ఉపన్యాసకుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు.

# తల్లిదండ్రులు ఆడ పిల్లలను ప్రోత్సహించాలి

## మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ -ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

పాడేరు,మార్చి8,ప్రభాతవార్త:



తల్లిదండ్రులు ఆడ పిల్లలను అన్ని రంగాల వైపు ప్రోత్సహించాలని, వారు సమాజంలో తలెత్తుకుని తిరిగేలా సపోర్ట్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచించారు. శనివారం ప్రపంచ మహిళాదినోత్సవ స్థానిక వి.ఆర్ ఫంక్షన్ హాలులో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో పాల్గొన్న కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ మహిళా సాధికారతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలను అమలు చేస్తున్నాయని, మహిళలు చైతన్యవంతం కావాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఒక్క మహిలనైనా అభివృద్ధి చేయాలననే సంకల్పం చేపట్టాలన్నారు. స్త్రీ ఒక శక్తి మాత్రమె కాదని క్రమశిక్షణకు మారు పేరని కొనియాడారు. 1813 లో ప్రపంచ యుద్ధం తరువాత మహిళలందరూ యుద్ధం వద్దనే నినాదంతో బయటకు వచ్చారని, దానికి గుర్తుగా ప్రతి ఏటా ప్రపంచ వ్యాప్తంగా మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని గుర్తు చేసారు. ఆడ పిల్లను యుక్త వయసు వచ్చాక పెళ్లి చేసి పంపించాలన్న ఆలోచన నుండి ప్రతి ఒక్కరూ బయట పడాలని, వారి రక్షణ భాద్యత సమాజం తీసుకోవాలని సూచించారు. పనిచేసే చోట మహిళా ఉద్యోగులు వేధింపులకు గురైతే మహిళా హెల్ప్ లైన్ 181 నెంబర్కు ఫోన్ చేయాలని సూచించారు. సఖీ కేంద్రం, వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో సమాజంలో మహిళలు, బాలికలు మానసిక, శారీరక హింసలకు గురైతే వెంటనే సంప్రదించాలని, వారికి అవసరమైన సహకారం లభిస్తుందని చెప్పారు. మహిళాభ్యున్నతి కోసం జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నది అన్నారు. జిల్లా పరిషత్ చైర్ పెర్సన్ జే. సుభద్ర మాట్లాడుతూ, మహిళలను ఎప్పుడూ చిన్న చూపు చూడరాదని, అన్ని రంగాలలో మగవారికి దీటుగా వారు విధులు నిర్వహిస్తున్న విషయం గుర్తించాలని కోరారు. జిల్లా ఎస్పీ సుమిత్ బర్ధర్ మాట్లాడుతూ ఏజన్సీలో మావోయిస్టుల కార్యక్రమాలను మహిళలు అధిగమించాలని, వారి వలన ఇబ్బందులుంటే పోలీసు దృష్టికి తీసుకురావాలని వారి పిల్లలను చదువు వైపు ద్రుష్టి మరల్చాలని అయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ, దివంగత మాజీ సిఎం ఎన్టీర్ సిఎంగా ఉన్నప్పుడు మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పించారన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని పలువురు మహిళలకు ప్రోత్సాహకాలు, పురస్కారాలు అందజేశారు. 790 మంది సభ్యులకు రూ. 5,05,000 లు స్త్రీ నిధి రుణాలు అందజేశారు. 1644 సంఘాలలోని 18,084 మంది సభ్యులకు రూ. 57,89,00,000లు బ్యాంక్ లి0కేజి కల్పించారు. 8 సంఘాలలోని 13 మంది సభ్యులకు 39 లక్షలు ఉన్నతి రుణాలు అందజేశారు. ఐదుగురు మహిళలకు నారీ శక్తి కింద 8,,లక్షలు అందజేశారు. పిఎంఈపి కింద ఇద్దరు మహిళలకు ఐదు లక్షలు అందజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. అదేవిధంగా వివిధ రంగాలలో సేవలు అందించిన సుమారు 90 మంది మహిళలలకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యక్రమాన్ని లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సి ఏం చంద్రబాబు ప్రసంగాన్ని మహిళలు తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డా. అభిషేక్ గౌడ, ఎఎస్పి ధీరజ్, డిఆర్ఓ కే. పద్మలత,తహశీల్దార్ త్రినాదనాయుడు,ఐసిడిఎస్ పిడి ఎన్. సూర్య లక్ష్మి, ట్రైకార్ సభ్యులు, లీడ్ బ్యాంకు మేనేజర్ మోతు నాయుడు, స్థానిక ఎంపిటిసి, సర్పంచ్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఆర్థిక అభివృద్ధికి డ్వాక్రా సంఘాల ఏర్పాటు..

## మహిళా డిఎస్సి ద్వారా ఉద్యోగాలు భర్తీ చేసింది టిడిపి ప్రభుత్వమే

## ధారేల సర్పంచ్, టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండు రంగ స్వామీ

ముంచంగిపుట్టు మార్చి 8, ప్రభాతవార్త



109వ ప్రపంచ మహిళా దినోత్స వం సందర్బంగా ధారేల పంచా యితి కేంద్రంలో శనివారం మహి ళ పోలీసు చెండ సుమలత అధ్య క్షతన జరిగిన మహిళ దినో త్సవం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ డివిజన్ నాయకులు, సర్పంచ్ పాండురంగ స్వామీ మాట్లాడుతు మహిళ హక్కుల కోసం న్యూయార్క్ నగరంలో 1908 సంవత్సరంలో ఓటు హక్కు కావాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తక్కువ పని దినాలు కల్పించాలని పని గంటలు కుదించాలని మహిళలకు జరుగుతున్న అన్యాయాలపై గళమెత్తి చివరికి ప్రపంచం వ్యాప్తంగా మహిళల కార్మిక ఉద్యమం నుండి మహిళ ఉద్యమం పుట్టిందని ఒక పక్క వివిధ సమస్యల పట్ల ప్రపంచం వ్యాప్తంగా కార్మిక ఉద్యమాలు 1914 లు మొదటి ప్రపంచ యుద్ధం 1917 సామ్యవాద సోషలిస్టు విప్లవం 1949 చైనా విప్లవం కార్మిక పోరాటం ఫలితంగా స్వతంత్ర పోరాట ఫలితంగా 1910 లో స్త్రీలు సమావేశమై ఓటు హక్కు కావాలని పని గంటలు తగ్గించాలని పెద్ద ఎత్తున ఉద్యమాలు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిస్థితులలో 1975 మార్చ్ 8 న సుమరు 75 దేశాలు కలిసి మహిళా దినోత్సవంగా ప్రతియేటా జరుపుటకు ఐక్య రాజ్య సమితి తీర్మానించింది అని అన్నారు.



మహిళ అభ్యున్నతి కోసం, ఆర్థిక అభివృద్ధి కోసం తెలుగు దేశం ప్రభుత్వము ద్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసిందని వడ్డీ లేని రుణాలు ఇస్తూ మహిళ అభివృద్ధికి కృషీ చేసిందని ఏ ప్రభుత్వము చెయ్యలేని విధంగా చంద్ర బాబూ ముఖ్యమంత్రి హయం మహిళ డిఎస్సీ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీ ది అని, తెలుగు దేశం పార్టీ హయాంలో ఏడు సార్లు డిఎస్సీ అవకాశం కల్పించదని భవిష్యత్తులో కూటమి ప్రభుత్వము లో మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలతొ పాటు రాజకీయ అవకాశాలు కూడా మహిళ ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వము కృషీ చేస్తుందని కూటమి ప్రభుత్వము లో మహిళలకు మంచి జరుగుతుందని ఈ సందర్భంగా టీడీపి డివిజన్ నాయకులు సర్పంచ్ పాంగి పాండు స్వామీ అన్నారు, అనంతరం వృద్ధురాలు అయిన చెండ కాసులమ్మ ను శాలువాతో సత్కరించి మహిళల మీద ఉన్నా గౌరవన్ని చాటుకొన్నారు. సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టంట్ గిరీష్ దొర, మహిళ డ్వాక్రా సంఘ నాయుకురాలు చెండా దుర్గ , పాంఘి.సరోజినీ , పాంగి శ్రీదేవి , విజయ లక్ష్మి , పెస ఉపాధ్యకులు ఏస్. మురళీ కృష్ణ, కార్యదర్శి త్రినాధ్ , వార్డు మెంబర్ లలిత్, ధారేల గ్రామ వ్యక్తలు ఏస్. కోటేశ్వర రావు, సియెచ్. గోపాలం టీడీపి నాయకులు లైకొన్, నాగేష్, రాము మరియు గ్రామ యువత పెద్దలు పంచాయితి మహిళలు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

# భూముల ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ సద్వినియోగం చేసుకోవాలి

## జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభం : జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

పాడేరు మార్చి8,ప్రభాతవార్త



ఆన్ లైన్ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. శనివారం స్థానిక కుమ్మ రిపుట్టు గ్రామం వద్ద మొదటిసారిగా జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో భూములు క్రయ విక్రయాలు తెల్లకాగితాలపై రాసుకునేవారని చెప్పారు. ఎల్టిఆర్ చట్టం ప్రకారం తాసిల్దార్ కార్యాలయంలో భూములు రిజిస్ట్రేషన్ జరిగేదని చెప్పారు. దానిని విచారణ చేసి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఎల్టిఆర్ చట్టం కింద ఫారం ఎల్ జారీ చేసే వారిని చెప్పారు. భూ యజమానులు భూములను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. భూములు రిజిస్ట్రేషన్ వల్ల ప్రభుత్వానికి ఆదాయం సమకూర్తుందని పేర్కొన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులకు లేఖ రాశామని చెప్పారు. టౌన్ ప్లానింగ్ వలన పట్టణం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఫారం కె, ఫారం ఎల్ గురించి స్థానిక మీడియా ద్వారా సచివాలయాల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం జిల్లాలో పాడేరు, రంపచోడవరంలో ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ అధ్యక్షురాలు జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభం వలన గిరిజనులకు మేలు జరుగుతుందని చెప్పారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియపై గిరిజనులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయడం వలన భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని పేర్కొన్నారు. డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ జి.బాలకృష్ణ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చామని చెప్పారు. గిరిజన చట్టాలకు లోబడి రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుందని చెప్పారు. గతంలో తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన రిజిస్ట్రేషన్లను ఆన్లైన్ చేస్తామని పేర్కొన్నారు. ఆన్లైన్ ప్రక్రియ వలన డాక్యుమెంట్లను ఎప్పుడైనా పొందడానికి అవకాశం ఉందన్నారు. భూములు, ఆస్తులు రిజిస్ట్రేషన్లు ఆన్లైన్ లో జరగడం వలన తప్పిదాలు జరగవని స్పష్టం చేశారు. బయోమెట్రిక్తో ఆధార్ నంబర్లకు రెవెన్యూ రికార్డులు అనుసంధానం చేసి రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పారు. జిల్లాలో రిజిస్ట్రేషన్లు పెరిగితే అరుకు వ్యాలీ, అదే విధంగా ఇతర మండలాల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. మండలాల్లోని భూముల మార్కెట్ విలువలను నిర్ణయించి ఆన్లైన్లో పొందుపరచడం జరిగిందన్నారు. భూముల విలువలను ఆన్లైన్లో చూసుకోవచ్చని అన్నారు. తాహసిల్దార్ కార్యాలయంలో జరిగిన భూముల రిజిస్ట్రేషన్లను ఆన్లైన్ చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఇద్దరు నూతన వధూవరులకు వివాహ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్ర మంలో జిల్లా రిజిస్టార్ డి.ఉపేంద్రరావు, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కే.కే.రమేష్, మండల తహాశీల్దార్ త్రినాదనాయుడు,సీనియర్ సహాయకులు ఎస్.చంద్రశేఖర్, మాజీ ఎంపి పీ బొర్రా విజయరాణి,చింతల వీధి సర్పంచ్ వంతాల సీతమ్మ, లగిసపల్లి సర్పంచ్ పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పక్కాఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

## యు.చీడిపాలెం మారుమూల గ్రామాల్లో హౌసింగ్ అధికారులు

కొయ్యూరు మార్చి 8 ప్రభాతవార్త



పీఎం జన్మన్ పథకంలో భాగంగా పక్కా ఇళ్ళు మంజూరైన లబ్దిదారులంతా ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసుకోవాలని హౌసింగ్ ఏఈ గోవింద్ కోరారు. శనివారం మండలంలోని మారుమూల యు. చీడిపాలెం పంచాయతీ పరిధిలోని గుట్లపాడు, ఎర్రగొండ, నీలవరం గ్రామాల్లో స్థానిక సర్పంచ్ దడాల రమేష్ నేతృత్వంలో కంప్యూటర్ ఆపరేటర్ దినేష్ తో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసిన వారికి బిల్లులు త్వరితగలిగితే మంజూరయ్యే బాధ్యత తమదేనన్నారు. ఎటువంటి అపోహలకు తావు లేకుండా త్వరితగతిన ఇళ్ళు నిరూపించుకోవాలని ఆయన కోరారు.

# మహిళలు అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణించాలి.. అటవీ సంరక్షణాధికారిణి ఉషారాణి

రాజవొమ్మంగి, మార్చి 8, ప్రభాతవార్త



మహిళలు అన్ని రంగాల్లో ఉన్నంతగా రాణించాలని రాజవొమ్మంగి అటవీ సంరక్షణాధికారిణి ఉషారాణి అన్నారు. రాజవొమ్మంగి మండల విద్యా వనరుల కేంద్రము నందు మండల యు.టి.ఎఫ్ అసోసియేషన్ సహాయ మహిళా అధ్యక్షురాలు కోడూరి లోవరాజు అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలితరం మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే చిత్రపటానికి రేంజర్ ఉషారాణి, యం. ఇ. ఓ సూరయ్య రెడ్డి. పూలమాలలు వేసారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను మహిళలందరూ ధైర్యంగా ఎదుర్కోవాలని. పిలుపునివ్వడం జరిగింది. ముఖ్య అతిథి ఫారెస్ట్ అధికారి ఉషారాణి, సీనియర్ మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. ఈసందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లోను ,సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్లు బీరబోయిన వెంకట లక్ష్మి, చోడి రాధ, యుటిఎఫ్ మండల మహిళ కార్యదర్శి తాడే వీర వెంకట ప్రసన్న, యుటిఎఫ్ మండల కార్యదర్శి మిరియాల సత్యవతి, సీనియర్ మహిళా ఉపాధ్యాయులు చోడి జోగరత్నం, తీగల నూకరత్నం, సిపిఎస్ మహిళా కన్వీనర్ రెడ్డి లక్ష్మి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి వీ సుబ్బారావు,కానేం శ్రీను, అసోసియేట్ గొలగాని శ్రీను, జిల్లా కార్యదర్శి మిరియాల రమేష్, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ దాసరి పైడిమల్లి, జిల్లా కౌన్సిలర్ పొట్టబోయిన రమణ వివిధ పాఠశాలల మహిళా ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు వైద్య సేవలు అందించడం ఆనందదాయకం.. డా.యామినిప్రియ

రాజవొమ్మంగి, మార్చి 8, ప్రభాతవార్త



మహిళలు వైద్య సేవలను అందిస్తూ ఎందరో ప్రాణాలను కాపాడటం ఆనందాయకంగా ఉందని జడ్డంగి పి. హెచ్.సి. డా.యామినిప్రియ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జడ్డంగి పిహెచ్ సిలో డా.యామిని ప్రియను వైద్య సిబ్బంది శాలువా కప్పి పూలమాలలు వేసి సత్కరించారు.వైద్యాధికారిని కేక్ కట్ చేసి అందరికి పంచారు. కార్యక్రమంలో డా.నాగార్జున, కె.లక్ష్మణరావు, డివి రమణ, డి.చిన్నయమ్మ, కె.శ్యామల, ఎస్ పెద్దరాజు, జి.రాంబాబు, సిహెచ్ గోవిందరాజు, పుల్లి సత్యనారాయణ, కె.సత్యవేణి, వై.దుర్గ, ఎం.అర్జున్, రమణ, కె.పాప పాల్గొన్నారు. జడ్డంగి పోలీస్ స్టేషన్ లో మహిళా పోలీసులను ఎస్. ఐ చిన్నబాబు సన్మానించారు. జడ్డంగి గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వారాతి శైలజ ఆధ్వర్యంలో విద్యార్థినులు ర్యాలీని నిర్వహించారు. ఆడపిల్లలు అడవికి వెలుగు మహిళలను గౌరవిద్దాం అంటూ నినాదాలు చేశారు. చికిలింత సచివాలయం వద్ద కొందలింగంపర్తి గ్రామానికి చెందిన స్వచ్ఛంద సేవకులు దబ్బా సునీత ను పంచాయితీ కార్యదర్శి రాంబాబు, మహిళలు శాలువా కప్పి పూలమాలలు వేసి సత్కరించారు. రాజవొమ్మంగి ఐ. సి. డి. ఎస్. కార్యాలయం వద్ద సి. డి. పి. ఓ ఎల్. దేవమణి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. సూపర్ వై జర్లు అరుణలత, అమ్మాజీ, అమ్మి రాజు, నాగజయలక్ష్మి, సత్యకుమారి, సోని, చక్రవేణి, అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు. రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగసుశీల ఆధ్వర్యంలో విద్యార్థినులు ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో సి. ఐ. సన్యాసినాయుడు, సీడిపిఓ ఎల్. దేవమణి, వార్డెన్ పద్మావతి, విద్యార్థినులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కొత్త మెనూను అమలు చేయాలి

రాజవొమ్మంగి, మార్చి 08, ప్రభాతవార్త



పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కొత్త మెనూను అమలు చేయాలని మండల విద్యాధికారి కె. వి. వి. సత్యనారాయణదొర అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. శనివారం మండల విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా యం. ఇ. ఓ మాట్లాడుతూ బడిబయట విద్యార్థులను గుర్తించాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్న రీత్యా విద్యార్థులకు త్రాగునీటి సమస్య రా కుండా చూడాలన్నారు. వచ్చే నెలలో బదిలీలు ఉన్న రీత్యా డి.ఐ.ఎస్లో వివరాలను అప్ లోడ్ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో యం. ఇ.ఓలు కె. వి.వి.సత్యనా రాయణ దొర, టి. సూరయ్య రెడ్డి, హెచ్. యం. లు గోపాలకృష్ణ, దినకర్, సిఆర్పీలు డి.శ్రీనివాస్, విష్ణువర్ధన్, సతీష్, మంగరాజు, ఆదినారాయణరెడ్డి, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు 298 మంది హాజరు



రాజవొమ్మంగి, మార్చి 08, ప్రభాతవార్త

శని వారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ఇంటర్ పరీక్ష కేంద్రంలో జరిగిన ఇంటర్ మొదటి సంవత్సర లెక్కలు, జుయాలజీ, హిస్టరీ పరీక్షలకు 298 మంది హాజరయ్యారని చీఫ్ సూపరిండెంట్ సంతోషి కుమారి తెలిపారు. 308 మందికి 298 మంది విద్యార్థులు హాజరు అయ్యారని, 10 మంది గైర్హాజరయ్యారని సంతోషికుమారి తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని ప్రత్యేక స్కాడ్ తనిఖీలు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం అన్నారు.

## ఉత్తమ మహిళా పోలీస్ ఇందిరా ప్రియాంక

కొయ్యూరు, మార్చి8 ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మండలంలోని రేవళ్లు మహిళా పోలీస్ దుమంతి ఇందిరా ప్రియంకకు రెండవ సారి అరుదైన బెస్ట్ ఎంప్లాయ్ గౌరవం దక్కింది. అల్లూరి జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్, తదితర ఉన్నతాధికారుల సమక్షంలో కొయ్యూరు ఐసిడిఎస్ సిడిపిఓ విజయ కుమారి చేతుల మీదుగా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు ఆమెను వరించింది. ఇలాంటి అవార్డులు ఎన్నెన్నో అందుకోవాలని, గిరిజన ముద్దుబిడ్డ దుమంతి ఇందిరా ప్రియాంక ఉన్నతమైన స్థాయికి ఎదగాలని కొయ్యూరు గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు ఆశా భావం వ్యక్తం చేస్తూ ఆమెను కొనియాడుతున్నారు.

## స్త్రీలు అన్ని రంగాల్లో ముందుండాలి..

హుకుంపేట, మార్చి 8, ప్రభాతవార్త



మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అరుకు ఎమ్మెల్యే రేగం మత్య లింగం కోరారు. మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుక లలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వైద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో పురుషులకు ఏమాత్రం తీసిపోకుండా స్త్రీలు రాణిస్తున్నారని, అలాగే ఆదివాసి ప్రాంతాలలో స్త్రీలు కూడా ఉన్నత విద్యలు చదువుకుని అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని సూచించారు. మన వ్యక్తిగత జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని సమాజంలోని అసమానతలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి చివరకు దేశ అత్యున్నత పీఠ నిరోహించిన మన భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము మహిళలకు స్ఫూర్తినివ్వడమే కాకుండా నిజమైన మహిళా సాధికారతకు నిర్వచనం గా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొమ్మరమ వై ఎస్ ఆర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బత్తిరి రవి ప్రసాద్, వైసిపి మండల పార్టీ ప్రెసిడెంట్ పాంగి అనిల్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాకర బొంజుబాబు మరియు పలువురు సర్పంచులు ఎంపీటీసీలు సి ఐ సన్యాసినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## మినుములూరు సచివాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

పాడేరు,మార్చి8,ప్రభాతవార్త



పాడేరు మండలం మినుములూరులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు స్థానిక సర్పంచ్ లంకేల చిట్టమ్మ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా పంచాయితీ అధికారి బి.లవరాజు,గ్రామ సచివాలయాల జిల్లా కో అర్డి నేటర్ పి ఎస్ కుమార్,ఎంపీడీఓ డేవిడ్ రాజు,ఈ ఓ అర్ డీ రమేష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పంచాయితీలో విశిష్ట సేవలు అందించిన మహిళా ఉద్యోగులకు, ఎ ఎం ఎం,మహిళా వెల్ఫేర్,అంగన్ వాడీ,ఆశ వర్కర్స్ లకు మహిళా దినోత్సవం సందర్భంగా శాలువాలు కప్పి పూల బోకెలను అందజేసి ఘనంగా అతిథులు చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. జిల్లాలో మినుములూరు గ్రామ పంచాయితీ విమెన్ ఫ్రెండ్లీ పంచాయితీగా ఎంపిక కావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు, ఎఎన్ఎం భవానీ మహిళా వెల్ఫేర్ జి.ధనలక్ష్మి, ఆంగ్వాడీ కీముదుదేవలత,ఆశ వర్కర్ పొంగి జెమ్మి,గ్రామ పెద్దలు మినుములు రాజులమ్మ, గేమ్మెలి దుంబ్రో, దాగరి సుమతీ,గ్రామ పెద్ద లంకేల విశ్వేశ్వరరావుతదితరులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించినప్పుడే సుస్థిర సమాజం ఏర్పడుతుంది..

### ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యులు పోతురాజు బాలయ్య

చింతపల్లి మార్చి 8 ప్రభాతవార్త



మహిళా అభివృద్ధి తోనే సుస్థిర సమాజాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు అని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య పడాల్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మహిళ కుటుంబ బాధ్యతలు నెరవేరుస్తూనే సమాజ శ్రేయస్సు కొరకు అన్ని రంగాలలో ముందుండి నడిపిస్తున్నారు అన్నారు. పురుషులతో ఏమాత్రం తక్కువ కాకుండా అన్ని రంగాల్లో మహిళలు పోటీ పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, మహిళ ప్రజా ప్రతినిధులను, ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. అలాగే స్థానిక డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ డిప్యూటీ కమాండెంట్ డి .అనిత ముఖ్య అతిథిగాపాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఎక్కడ మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవత మూర్తులు ఉంటారు అన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. మండల కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఏపీవో శ్రీనివాసరావు, సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, వైస్ ఎంపీపీ గోపీ నాయక శారద, ఎంపీటీసీ ధారలక్ష్మి , కో ఆప్షన్ సభ్యుడు నాజర్వల్లి, మాజీ వైస్ ఎంపీపీ భూసరి కృష్ణారావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయ భారతి, కే .లలితా పావని, జగదీష్ బాబు, టీ. జగత్ రాయ్, నాగేంద్రబాబు, ఐసిడిఎస్ వెలుగు సిబ్బంది, మరియు డిగ్రీ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బంగళవలసలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అరకులోయ, మార్చి 8, ప్రభాతవార్త



అరకలోయ మండలంలోని సుంకరమెట్ట పంచాయతీ పరిధిలోకి వచ్చే బంగళ వలస గ్రామంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. గిరిజన మహిళా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొని మహిళా దినోత్సవం ను జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, గ్రామస్తులు భవాని, బిమల, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## సిడిపిఓ విజయకుమారిని సన్మానించిన జిల్లా కలెక్టర్



కొయ్యూరు మార్చి 8 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొయ్యూరు ఐసిడిఎస్ సిడిపిఓ విజయ కుమారిని జిల్లా కలెక్టర్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇతర జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో కప్పి సన్మానించారు. విధులలో సిడిపిఓ విజయకుమారి ఉత్తమ ప్రతిభ కనబరుచుతూ, మరో పది మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.

## గిరిజన విలేకరుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

హుకుంపేట మార్చి 8, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సేవ సంఘం ఆధ్వర్యంలో స్థానిక జ్ఞాన సాగర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని శని వారం నిర్వహించారు. ఒకేషనల్ జూనియర్ కళాశాల ఫౌండర్ బ్రహ్మకుమారి అమ్మను దుస్సాలువతో సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ మహిళలకు రక్షణ బాధ్యత వారి తల్లిదండ్రులు తీసుకోవాలని అన్నారు. అమ్మను మించిన దైవం లేదని అమ్మను దైవంగా భావిస్తూ స్ఫూర్తిదాయకంగా ముందుకు సాగాలన్నారు. సమాజంలో మహిళలపై అణిచివేతకు గురవుతున్నా రన్నారు. మహిళలను గౌరవించిన నాడే నిజమైన మహిళ దినోత్సవం అని అన్నారు. ఏ.పీ.టీ.ఆర్.ఏ డివిజన్ విలేకరులు సిహెచ్ రమణ, పి సూర్యారావు, ఎం రాజు, టి సునీల్,ఆనంద్, పండు,శ్రీను నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## షెడ్యూల్డ్ ప్రాంతాల్లో సర్వాధికారాలు ఆదివాసీలకే ఉండాలి.

### రాజ్యంగం కల్పించిన గిరిజన చట్టాలు, హక్కులు సమర్ధవంతంగా అమలుచేయాలి

### - దండకారణ్య ఉద్యోగ సమితి కేంద్ర కమిటీ సభ్యుడు సమిరెడ్డి మాణిక్యం

చింతపల్లి మార్చి 8 ప్రభాతవార్త.



షెడ్యూల్డ్ ప్రాంతాల్లో సర్వాధికారాలు ఆదివాసీలకే ఉండాలని దండకారణ్య ఉద్యోగ సమితి కేంద్ర కమిటీ సభ్యుడు సమి రెడ్డి మాణిక్యం అన్నారు. శనివారం ఆర్.ఐ.టీ.ఐ. మైదానంలో రాష్ట్ర సలహాదారుడు డాక్టర్ చెండా కేశ్వరరావు అధ్యక్షతన దండకారణ్య ఉద్యోగు సమితి (డిఈవో) సమావేశం జరిగింది. ఈకార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర కమిటీ సభ్యుడు మాట్లాడుతూ రాజ్యాంగంలో ఆదివాసీల సం క్షేమం, అభివృద్ధి కోసం ఐదు. ఆరు షెడ్యూల్ పొందుపర్చడం జరిగిందన్నారు. దక్షిణ భారతదేశ గిరిజన ప్రాంతాలు ఐదో షెడ్యూల్ పరిధిలోకి వస్తాయన్నారు. ఆదివాసీల కోసం రాజ్యంగం కల్పించిన ప్రత్యేక హక్కులు. చట్టాలు షెడ్యూల్ ప్రాంతాల్లో పాలకులు, అధికారులు సమర్ధవంతంగా అమలు చేయాల న్నారు. ప్రధానంగా భూబదలాయింపు 1/70 చట్టం గిరిజన ప్రాంతంలో సమర్ధవంతంగా అమలుకావ డంలేదన్నారు. షెడ్యూల్ ప్రాంతాల్లో భూములపై సర్వాధికారాలు, ఆదివాసీలకు మాత్రమే ఉంటాయని ఈచట్టం చెబుతుందన్నారు. సమతా తీర్పు ఆదివాసేతర సంస్థలకు సైతం గిరిజన ప్రాంత భూముల షెడ్యూల్డ్ ఆధారంగానే జీవో నంబరు-3 అమలులోకి వచ్చిందన్నారు. అయితే జీవోను దేశ అత్యున్నత న్యాయస్థానం కొట్టివేయడం బాధకరమన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు జీవో నంబరు-3 పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆదివాసీలకు షెడ్యూల్ ప్రాంతాల్లో స్వపరిపాలన ఉండాల న్నారు. ఆదివాసీ ప్రాంతానికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే లక్ష్యంతో దండకారణ్య ఉద్యోగుల సమితి పని స్తుందన్నారు. గిరిజన ప్రాంత ప్రజలను ఆదివాసీ గ్రామాలనుంచి వెళ్లగొట్టే ప్రయత్నాలు జరుగుతు న్నాయన్నారు. ఈచర్యలను అడ్డుకుంటామని, ప్రభుత్వాలకు ఆదివాసీలపై చిత్తశుద్ధి ఉంటే గిరిజన ప్రాంతంలో ఆదివాసీ చట్టాలకు విఘాతం కలగకుండగా పరిశ్రమలు నిర్మించి యువతకు ఉపాధి కల్పించాలన్నారు. రాష్ట్ర సలహాదారుడు మాట్లాడుతూ దండకారణ్య విమోచన సమితి (డీఎల్వో) జిల్లా. రాష్ట్ర స్థాయి కమిటీల రెండేళ్ల కాలపరిమితి పూర్తికావడంతో రద్దు చేశామన్నారు. త్వరలో నూతన క మిటీలకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో డిఈవో రాష్ట్ర అధ్యక్షుడు కోరా ఆనంద్. కార్యదర్శి సతీశ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు కండకర్ల కాంతారావు. ప్రధాన కార్యదర్శి మార్కురాజు, గసాడి మల్లేశ్వరరావు, విద్యా ర్థి సంఘం రాష్ట్ర ఇన్చార్జి చల్లంగి కృష్ణ కార్యదర్శి మామిడి ప్రసాద్. రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలక పురు షోత్తం. డీఎల్వో నాయకులు కవడం కాసులమ్మ, వెంకయమ్మ, మాజీ ఎంపీపీ కవడం మచ్చమ్మ పాల్గొన్నారు.

## జీకేవీధిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### మహిళలు అన్ని రంగాలలో రాణించాలి : ఎంపీపీ బోయిన కుమారి, సిడిపిఓ లక్ష్మీదేవి

గూడెంకొత్తవీధి మార్చి 8 ప్రభాతవార్త



మహిళలు అని రంగాలలో రాణిస్తూ దేశ అభివృద్ధికి కీలక పాత్ర పోషించాలని జీకేవీది ఎంపీపీ బోయిన కుమారి, సిడిపిఓ లక్ష్మీదేవి అన్నారు. శనివారం జీకేవీధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సమాజంలో మహిళల పాత్ర కీలకమని అన్ని రంగాలలో రాణించేందుకు మహిళలు ముందుండాలని విద్యా వైద్యం వ్యాపార రాజకీయ క్రీడారంగాలలో రాణించాలని సూచనలు చేశారు. మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తూ సమాజంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు పొందేందుకు కృషి చేయాలన్నారు.సృష్టిలో స్త్రీ లేకపోతే జననం లేదని గమనం లేదని జీవం లేదని స్త్రీ లేకపోతే సృష్టే లేదని స్త్రీ యొక్క ఆవశ్యకతను చాటి చెప్పారు.అనంతరం ఉత్సాహంగా విధులు నిర్వహిస్తున్న అంగన్వాడి సూపర్వైజర్లకు అంగన్వాడి కార్యకర్తలకు శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వలసమ్మ, రామలక్ష్మి, మోహిని, కృష్ణకుమారి, కిశోర బాలికలు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

### తెలియజేసిన దేవీపట్నం మండల కూటమి నాయకులు

### స్వయం ఉపాధితో మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక పురోగతి సాధించి

### సగర్వంగా జీవించాలి.. మాజీ ఎంపీటీసీ మాగాపు కుమారి

దేవిపట్నం మార్చి 8 ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని దేవిపట్నం మండలం ఇందుకూరులో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి మాగాపు కుమారి మాట్లాడుతూ మహిళల సాధికారిక దిశగా మన అందరి కర్తవ్యాన్ని గుర్తుచేసే రోజు ఈరోజు కావడం విశేషమన్నారు.. మహిళలు అన్ని రంగాల్లోకి ముందుకు రావాలంటే, విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో సరైన భాగస్వామ్యం అనేది తప్పనిసరి అని ఆమె పేర్కొన్నారు.. మహిళా హక్కులతో పాటు, సమానత్వం, సాధికారత సాధించడం కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం ముఖ్య ఉద్దేశమని.. సమాజంలో మనం ఒక మహిళను బలపరిస్తే, ఆమె కుటుంబాన్ని బలపరుస్తుందని, ఒక కుటుంబం బలంగా ఉంటే సమాజం అభివృద్ధి చెందుతుందనే నినాదంతో మనమందరం ముందుకు వెళ్లినప్పుడే ఈ సమాజంలో మనమందరం ముందుకు వెళ్తమని అన్నారు..76 ఏళ్ల స్వాతంత్ర దేశంలో మనువాద అకృత్యాలైన, సతీసహగమనం, బాల్యవివాహాలు వంటి సామాజిక దురాచారాల నుండి బయటపడి, నేడు సమాజంలో స్త్రీ ఒక ప్రత్యేక గుర్తింపును సాధించుటకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు..నా సహచర తోబుట్టువులు, మహిళలకి పేరుపేరునా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు..అనంతరం మాజీ ఎంపిటిసి మాగాపు కుమారి మాజీ సర్పంచ్ కందికొండ గౌరీస్వారి లను దుశ్శాలువాలతో సత్కరించి కేకు కట్ చేసి మిఠాయిలను పంచారు.ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జి%డ% రాష్ట్రతెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి మాగాకు బాబురావు, రాష్ట్రీ ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి గోళ్ళ చంటిబాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవళం శివరామకృష్ణ,మాజీ మండల అధ్యక్షుడు తైలం గంగాధర్ రావు, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ కేశవరపు చంద్రకుమార్(పండు),మాజీ ఎంపీటీసీలు చారపు రాంబాబు, ముచ్చు చిన్ని,ముచ్చు బాబురావు,ఈరేటి బ్రాహ్మజీ, పాతాళ పండు,దబ్బా నాని,పుట్టపల్లి మల్లేశ్వరరావు, ఈరేటి సుజాత, ఈరేటి వరలక్ష్మి, ఈరేటి శివ పార్వతి, జమ్మి కవిత, మూలపర్తి రమాదేవి, ఈరేటి సీతయమ్మ, జళ్ళుమూరి యజ్ఞవతి,గోడలి నీలవేణి, ఛత్రుచర్ల మంగాదేవి, కురుపల్లి దేవి, తైనా గిరి,తైనా సత్యవతి మరియు కార్యకర్తలు, తెలుగుమహిళలు భారీగా పాల్గొన్నారు..

## బదిలీపై వెళ్తున్న పోలీసు సిబ్బందికి సత్కారం

### నిబద్ధతతో విధులు నిర్వహించాలని ఆకాంక్షించిన జీకేవీది సీఐ,ఎస్ఐ

గూడెంకొత్తవీధి మార్చి 8 ప్రభాతవార్త



నిబద్ధతతో విధులు నిర్వహించి ఉన్నతమైన పోలీసు అధికారులుగా గుర్తింపు పొందాలని బదిలీపై వెళ్తున్న జీకేవీధి సర్కిల్ పోలీసు సిబ్బందిని సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్,సబ్ ఇన్స్పెక్టర్ అప్పలసూరి ఆకాంక్షించారు.శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో మైదాన ప్రాంతానికి బదిలీపై వెళ్తున్న సిబ్బందిని ఘనంగా సత్కరించారు.ఏళ్ల తరబడి ఒకే చోట విధులు నిర్వహిస్తూ వేరే ప్రాంతానికి బదిలీ కావడం బాధాకరమని ఎక్కడ విధులు నిర్వహించిన బాధ్యతాయుతంగా మెలగాలని సిబ్బందికి సూచించారు.మెలకువలతో విధులు నిర్వహించి ఉన్నతమైన అధికారులుగా గుర్తింపు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు...

ముంచంగిపుట్టు, మార్చి 8, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి పంచాయతీ బోడిపుట్టు గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని శనివారం గ్రామంలో గ్రామ మహిళలకు గ్రామ పెద్దలు యువత దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు మజ్జి సుబ్బలక్ష్మి హాజరయ్యారు. ముందుగా గ్రామ మహిళల చేతులమీదుగా కేక్ కటింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ సృష్టికి జీవం పోసింది మహిళ. మహిళను గౌరవించడం మన అందరి బాధ్యత అని, నేడు మహిళలు అన్ని రంగాల్లో ఉద్యోగ వ్యాపార రంగంలో ఉంటూ పురుషులకు సమానంగా పోటీపడి ముందుకు సాగుతున్నారని ఆర్థిక అభివృద్ధి రంగాల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని ఎందుకు మహిళలు తమ హక్కులు చట్టాలు పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉద్యోగస్తులు, రైతులు, యువత, విద్యార్థులు పిల్లలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గృహాల లబ్దిదారులకు రూ.లక్ష అదనపు నిధులు

### జిల్లాలో 38,385 మంది అర్హులుగా గుర్తింపు -పాడేరు హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ బి. నాయక్ వాబు

చింతపల్లి మార్చి 8 ప్రభాతవార్త



ఆదిమజాతి ఆదివాసీలు(పీవీటీజీ) పక్కా గృహాల లబ్దిదారులకు ప్రభుత్వం రూ.లక్షల అదనపు నిధులు మంజూరు చేసిం దని, జిల్లాలో 38,385 మంది అర్హులుగా గుర్తించామని పాడేరు హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ బి. నాయక్ బాబుఅన్నారు. శని వారం మండలంలోని శివారు సీపీఐ మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన బలపం పంచాయతీ గిరిజన గ్రామాల్లో ఆయన పర్యటించారు. బలపం ప్రాంత ఆదివాసీలకు కూటమి ప్రభుత్వం తొలిసారిగా పక్కా గృహాలు మంజూరు చేయడంతో హౌసింగ్ అధికారులకు ఆదివాసీలు పూలదండలు వేసి ధింసా నృత్యంతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తొలిసారిగా పీవీటీజీ, నాన్ పీవీటీజీలకు అత్యధిక సంఖ్యలో పక్కా గృహా లను మంజూరు చేసిందన్నారు. చింతపల్లి మండలంలో 3,097 మంది పీవీటీజీలు పీఎం జన్మన్ పథకానికి ఎంపిక కాగా కే వలం బలపం పంచాయతీ పరిధిలోనున్న 16పీవీటీజీ గ్రామాలకు 315 ఎక్కా గృహాలు మంజూరు చేసిందన్నారు. పీఎం జన్ మన్ పథకం ద్వారా పక్కా గృహాల నిర్మాణాలకు ప్రభుత్వం తొలివిడతగా రూ.20లక్షలు మంజూరు చేసిందని, రాష్ట్రపతి చొరవతో మరో రూ.లక్షల అదనపు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈపథకం ద్వారా ఎంపికైన పీవీటీజి కుటుంబా నికి పక్కా గృహం నిర్మాణానికి రూ.3.30లక్షల నిధులు అందజేస్తుందన్నారు. అలాగే 2021-22 గ్రామీణ పదకంలో ఎంపికైన పీవీటీజీ లబ్దిదారులకు సైతం ఆదనపు నిధులు వర్తిస్తాయన్నారు. గతంలో మంజూరు చేసే రూ.18లక్షలతోపాటూ మరో రూ.లక్షల నిధులు అందుతాయన్నారు. నాన్ పీవీటీజిలందరకి ఎక్కా గృహాలు మంజూరు చేసేందుకు వీఎంఏవై గ్రామీణ 2.0 సర్వే చేస్తున్నామన్నారు. ఈసర్వేలో ఎంపికైన ప్రతి కుటుంబానికి పక్కా గృహల మంజూరు చేస్తామన్నారు. చింతపల్లి లో ఇప్పటి వంకు 1050 మంది అర్హులుగా గుర్తించామన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒకరు మార్చి 31లోగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ ద్వారా ఈ కేవైసీ గ్రామీణ 2.0 సర్వే చేయించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ ఏఈ కె రమణబాబు, వర్కు ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

## శృంగవరం శ్రీలక్ష్మీప్రసన్న ఫుడ్ ప్రొడక్ట్స్ పరిశ్రమ వద్ద ఘనంగా మహిళా దినోత్సవం

నర్సీపట్నం(నాతవరం), మార్చి 8,ప్రభాతవార్త



నాతవరం మండలం శృంగవరం శ్రీలక్ష్మీప్రసన్న ఫుడ్ ప్రొడక్ట్స్ అధినేత, టీడీపీ సీనియర్ నాయకులు వెలగా వెంకట గంగాధర రంగ నాయకులు, టీడీపీ యువనేత వెలగా వెంక టకృష్ణారావు ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర, తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ, టీడీపీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ కోటనందూరు మాజీ ఎంపీపీ దొంతులూరు చిరంజీవి రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సూర్యచంద్ర మాట్లాడుతూ ఈ ఫుడ్ ప్రొడక్ట్స్ పరిశ్రమ వల్ల నాతవరం మండలానికి చెందిన సుమారు 500 మంది మహిళలు ఉపాధి పొందుతున్నారన్నారు. 22 ఏళ్ల నుంచి ఈ ప్రాంతంలో గల మహిళలకు ఉపాధి ఇస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ ప్రాంతంలో మహిళా దినోత్సవం జరుపుకోవడం హర్షణీయమని చెప్పారు.

## గంభీరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



ఆనందపురం, మార్చి 8, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని గంభీరం గ్రామ పంచాయతీలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. విశాఖపట్నం జిల్లాలో ఉమెన్ ఫ్రెండ్లీ గ్రామ పంచాయతీగా గంభీరాన్ని ఎంపిక చేసారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో సేవలందించిన సచివాలయం, పారిశుధ్య సిబ్బందిని సత్కరించారు. పంచాయతీలో గల గర్భిణి లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి డాక్టర్ జానకి, ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక, గంభీరం సర్పంచ్ వానపల్లి లక్ష్మీ సత్కరించి సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వి ఏ శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కే.చలపతిరావు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీతం కళాశాల విద్యార్థులు



మాధవధార, మార్చి 8, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని, విజయనగరం దిశా పోలీస్ స్టేషన్‌లో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిం చారు. కార్యక్రమం లో సీతం కళాశాల విద్యార్థి నిలు, మహిళా అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొ న్నారు. మహిళా సాధికారత మరియు భద్రతను ప్రోత్సహించే ఉద్దేశంతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా సీతం విద్యార్థినిలు "మహిళా సాధికార పూర్ణత నృత్య దీపిక" అనే థీమ్‌తో ఆకర్షణీయమైన నృత్య ప్రదర్శన చేశారు.ఈ ప్రదర్శన ద్వారా మహిళా సాధికారతకు సంబంధించిన ముఖ్యమైన సందేశాన్ని అందించారు.లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడంతో పాటు,సమగ్ర సమాజ నిర్మాణంలో విద్య యొక్క పాత్రను సూచించింది.మహిళా హక్కులు, సాధికారతకు తమ మద్దతును ప్రకటించే ఒక గొప్ప వేదికగా నిలిచింది. కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశీభూషణ రావు మాట్లాడుతూ మహిళల భద్రత, హక్కులు, సాధికారతను ప్రోత్సహించడంలో ఒక గొప్ప చర్య అని,సామాజిక బాధ్యతను నేర్పించే విధంగా ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొన్నందుకు సీతం విద్యార్థినిలు,మహిళా అధ్యాపకులను అభినందిం చారు. కళాశాల ప్రిన్సిపాల్ రామమూర్తి, అధ్యాపకులు ఎమ్.భార్గవి,గాయత్రి కిరణ్, అనిల్ గాంధీ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## క్యాంపస్ డ్రైవ్ ద్వారా మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి 27 మంది విద్యార్థులు ఎంపిక

విశాఖపట్నం, మార్చి 8, ప్రభాతవార్త

భారతదేశంలో డిజిటలైజేషన్ పెరుగుదలతో, గత 12 నెలల్లో క్యాంపస్ నియామకాల్లో నైపుణ్యాలకు డిమాండ్ 10-15% పెరిగిందని మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ వరద రవికుమార్ పేర్కొన్నారు. మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, భార్గో ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి విశాఖపట్నంలో నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో పైథాన్/జావా/నెట్‌లో మంచి నైపుణ్యం కలిగిన దాదాపు 225 మంది బి.టెక్ ఫ్రెషర్లు/గ్రాడ్యుయేట్లు అసోసియేట్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పదవి కోసం శనివారం పాల్గొన్నారని ఆయన వివరించారు. ఎంపికైన 45 మంది అభ్యర్థులలో 27 మంది మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి వచ్చారన్నారు. మిలీనియం ఎల్లప్పుడూ విద్యార్థులకు అధునాతన టెక్నాలజీలపై శిక్షణ ఇవ్వడం ద్వారా వారి నైపుణ్యాలను మెరుగుపరచడంపై దృష్టి సారిస్తుందని ఆయన ప్రకటించారు. గతవారం యలమంచిలి సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్స్‌తో నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో 25 మంది విద్యార్థులు ప్లేస్‌మెంట్ పొందారని ఆయన గుర్తు చేశారు. అన్ని రంగాలకు చెందిన ప్రముఖ కంపెనీలతో ప్రతినెల జాబ్ ఫెయిర్‌లు మరియు క్యాంపస్ డ్రైవ్‌లను నిర్వహించడానికి ప్రయత్నాలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరచుకోవడంపై దృష్టి పెట్టాలని, తద్వారా వారు నమ్మకంగా ఇంటర్వ్యూలను ఎదుర్కోగలరని ఆయన నొక్కి చెప్పారు. మిలీనియం డేటా సైన్స్, డేటా అనలిటిక్స్, డెవ్‌ఆప్స్ మరియు ఫుల్ స్టాక్స్ వంటి ట్రెండింగ్ కోర్సులను అందిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. వీటికి మార్కెట్లో అధిక డిమాండ్ ఉంది, పరిశ్రమ సంపన్నులైన అనుభవజ్ఞులైన అధ్యాపకులు చాలా నామమాత్రపు ధరలకు ఉన్నారు. "భార్గో ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నంలో ప్రముఖ బిజినెస్ సొల్యూషన్స్ ప్రొవైడర్, మంచి కెరీర్ అవకాశాలు ఉన్నాయి" అని ఆయన అన్నారు "భార్గో ఇన్నోవేషన్స్ నుండి అసిస్టెంట్ మేనేజర్ = వై. విశ్వనాథ్ రాజు మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వెబ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్‌లో కీలక పాత్ర పోషిస్తోందని, అభ్యర్థులు మెరుగైన కెరీర్ అవకాశాల కోసం డేటా సైన్స్ వంటి హై ఎండ్ సాఫ్ట్‌వేర్ కోర్సులతో తమను తాము అప్‌గ్రేడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సాఫ్ట్‌వేర్ కోర్సులకు బాగా గుర్తింపు పొందిన శిక్షణా కేంద్రమని మరియు క్యాంపస్ డ్రైవ్ నిర్వహించడం ద్వారా నైపుణ్యం కలిగిన అభ్యర్థులను అందించినందుకు యాజమాన్యాన్ని అభినందించారు. తరువాత రెండు యాజమాన్యాలు ఎంపికైన అభ్యర్థులందరినీ అభినందించాయి. ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ హెచ్.ఆర్ మేనేజర్ బి.దివ్య జ్యోతి, హెచ్.ఆర్ ఎగ్జిక్యూటివ్ జి.సాగర్ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25

# 19 నుండి 10వ తరగతి వార్షిక పరీక్షలు

చీపురుపల్లి మార్చి 8, ప్రభాతవార్త



మార్చి నెల 19వ తేదీ నుండి 10వ తరగతి ఓపెన్త్ టెన్త్ క్లాస్ పరీక్షలు జరగనున్నాయని చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి చంద్రశేఖర్ కుమార్ శనివారం నాడు విలేకరులకు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం అమరావతి ఎస్ఎస్‌సి పబ్లిక్ ఎగ్జామినేషన్స్ ఏపీ ఓపెన్ స్కూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ హై స్కూల్ ద్వారా 10వ తరగతి పరీక్షలు కట్టిన విద్యార్థులు వారి యొక్క హాల్ టికెట్స్ పాఠశాల సార్వత్రిక విద్యా కేంద్రం నుండి తీసుకొనుటకు కోరుచున్నాను అని ఆయన వివరించారు. ఈనెల మార్చి 19వ తేదీ నుండి వారికి 10వ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించబడును కాబట్టి అభ్యసకులు వారి యొక్క హాల్ టికెట్లు చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాల సార్వత్రిక విద్యా కేంద్రం నుండి కలెక్ట్ చేసుకొనుటకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి చంద్రశేఖర్ కుమార్, ఓపెన్ స్కూల్ నిర్వాహకులు కే మురళి తెలిపారు.

# సిబిల్లి పెద్దవలసలో గ్రామదేవత పండుగ

మక్కువ, మార్చి 8 ప్రభాతవార్త :



సిబిల్లి పెద్దవలస గ్రామంలో గిరిజనుల ఆరాధ్య దేవత గంగమ్మ తల్లి పండుగను ఈనెల 10,11,12 తేదీలలో గ్రామ దేవత పండుగను పెద్దలు నిర్ణయించడం జరిగింది. అమ్మవారి ఘటాలను ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గ్రామ దేవత కమిటీ సభ్యులు సర్పంచ్ , పూడి తిరుపతిరావు, మాజీ సర్పంచ్‌లు తీళ్ల కిరణ్, పూడి శ్రీనివాసరావు యామల లక్ష్మణరావు, తేలు కోటి పండుగ తేదీలను తెలియపరిచారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

గజపతినగరం,మార్చి 8 ప్రభాతవార్త :



మాజీ మంత్రివర్యులు, జనసేన పి.ఏ.సి సభ్యురాలు పడాల అరుణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ముందుగా కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. మహిళా సాధికారతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అనంతరం మహిళలను సన్మానించారు. ఈ సమావేశంలో జనసేన గజపతినగరం మండల అధ్యక్షులు మునకాల జగన్నాధ రావు, దత్తిరాజేరు మండల అధ్యక్షులు చప్ప అప్పారావు, జనసేన పార్టీ నాయకులు, రైతు సంస్థల నీటి వినియోగదారుల సంఘం ప్రాజెక్టు కమిటీ డైరెక్టర్ తాళ్లపూడి సౌమిత్రి త్రివేది, ఐటీ విభాగం కోఆర్డినేటర్ బోడసింగి సునీల్, ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహక కమిటీ సభ్యులు మామిడి దుర్గాప్రసాద్, మండల లక్ష్మనాయుడు, రాపాక సాయి సురేష్, యాట్ల తిరుపతి రావు, యశ్వంత్, వీర మహిళలు శరణ్య, రూపా దేవి, ఉమా, పరమేశ్వరి,ధనలక్ష్మి, వరలక్ష్మి, కుమారి, పతివాడ లక్ష్మి, రమ, రాధా పాల్గొన్నారు.

# ఓర్పు సహనం అనేవి స్త్రీలకు సహజ గుణాలు

మెరకముడిదాం, మార్చి 8 ప్రభాతవార్త :



మండలంలోని బిల్లలవలస ఉన్నత పాఠశాలలో, గర్భాం శ్రీ రవితేజ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సత్యరావు మాస్టార్ మాట్లాడుతూ ఓర్పు సహనం అనేవి స్త్రీలకు ఉన్న రంఎడు సహజ గుణాలని తద్వారా పలు విజయాలు ఆమె సొంతమన్నారు. ఈ రోజుల్లో అన్ని రంగాల్లో స్త్రీలు అత్యున్నత స్థాయికి చేరారని, ప్రతి ఒక్కపురుషుడి వెనుక స్త్రీ ఉంటుందని అన్నారు. అనంతరం ఆటల్లో గెలుపొందిన మహిళా ఉపాధ్యాయినిలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రవితేజ ఇంగ్లీషు మీడియం స్కూల్ కరస్పాండెంట్ విజినిగిరి శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.మోహనరవు, తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మ రక్షణకి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకి గ్రామస్థుల వినతి

లక్కవరపుకోట మార్చి 8 ప్రభాఈవార్త :

లక్కవరపుకోట మేజర్ పంచాయతీ లో గల పురాతన దేవాలయాల అభివృద్ధికి వాటిలో పూజాదికాలు జరిపించి సనాతన ధర్మాన్ని కాపాడేందుకు తగిన చర్యలు తీసుకునే లా దేవాదాయ శాఖ అధికారుల్ని ఆదేశించాలని కోరుతూ ఎల్ కోట గ్రామస్థులు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారికి వినతి పత్రం ద్వారా విన్నవించారు గ్రామం లోని శ్రీ సీతారామాలయం అలాగే శ్రీ వీరభద్ర స్వామి ఆలయాలకు వందల ఎకరాలు దేవుడి మన్యం భూములు ఉన్నాయని వీటి పరిరక్షణకు దేవాదాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని అలాగే ఆలయాల్లో పూజారులకు జీతాలు ఇవ్వక దూప దీప నైవేద్యాలకి సహకరించక ఆలయములో అప్పుడప్పుడు తప్ప నిత్యా దీపారాధన జరగడము లేదన్నారు వీరభద్ర స్వామి ఆలయములో శ్రీ హరి శర్మ ఆధ్వర్యములో పూజలు జరుగుతున్నా సీతారామలయములో ఎప్పుడో కానీ దీపం పెట్టేవారు లరని ఈ అలక్ష్యానికి కారణం అధికారుల నిర్లక్ష్యంగా వారు ఎమ్మెల్యేకి తెలిపారు అధికారుల పై చర్యలు తీసుకుని సనాతన ధర్మాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేసారు ఈ కార్యక్రమం లో మోటూరు గోవింద జామి వెనటేశ్వర్లు జామి అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# ఉమెన్స్ డే రోజున ఉద్యోగాల తొలగింపు అన్యాయం..



చీపురుపల్లి, మార్చి 8 ప్రభాతవార్త :

మహిళలను అని కూడా చూడకుండా మహిళా దినోత్సవం రోజునే ఉద్యోగాల నుంచి తొలగిస్తూ చీపురుపల్లి మండలంలోని కర్లాం గ్రామానికి చెందిన శ్రీ వెంకటరామ పౌల్ట్రీస్ యాజమాన్యం నిరంకుశ ధోరణికి పాల్పడిందని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. యాజమాన్యం నిరంకుశ తత్వానికి నిరసనగా శనివారం నాడు సుమారు 25 మంది ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. సి ఐ టి యు నాయకులు గౌరు నాయుడు సామర్థంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో బాధిత మహిళా ఉద్యోగులు వారి ఆవేదన వ్యక్తం చేశారు. కర్లాం చుట్టుపక్కల గ్రామాలలో నివసిస్తూ గత 13 సంవత్సరాల నుంచి ఇదే కంపెనీలో పనిచేస్తూ మా కుటుంబాన్ని పోషించుకుంటున్న తమకు బదిలీల పేరుతో కంపెనీ యాజమాన్యం వేధిస్తుందని మహిళలు వాపోయారు.

# గ్రామీణ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

## సీడాప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.శ్యామ్ ప్రసాద్

నెల్లిమర్ల,మార్చి 8,ప్రభాతవార్త :

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధిశాఖా మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినట్టు ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.శ్యామ్ ప్రసాద్ చెప్పారు. గురువారం ఇక్కడ జిల్లా స్థాయి జెడిఎం (జాబ్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్) లకు ఆయన శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్ మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్) చైర్మన్ జి.దీపక్ రెడ్డి, సిఇఒ పి.నారాయణ స్వామి వర్చువల్ విధానంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్న రెండేళ్లలో 30వేల మంది యువతకు ఉపాధి, వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో సీడాప్ పనిచేస్తొందన్నారు.

తొలిరోజు శిక్షణ కార్యక్రమంలో సెంచూ రియన్ విశ్వవిద్యాలయం విస్తరణ, స్కిల్స్, ఇంక్యుబేషన్ సెంటర్ డీన్ ప్రొఫెసర్ జె. అనీల్ కుమార్ బిజినెస్ మోడళ్లు, మార్కెటింగ్ లింకేజిలు, బై బ్యాక్ విధానం తదితర అంశాలపై వివరించారు. అలాగే వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం, ఆదాయ మార్గాలు గురించి వివరించారు. దినకర్, సుమన్ తదితరులు చేపల పెంపకం, గొర్రెల పెంపకం, మురికి నీరు శుద్ధి, వెనిలా, సాఫ్రాన్, దుస్తుల తయారీ, అరకు కాఫీ, డ్రాగన్ పండ్ల తోటల పెంపకం, పుట్ట గొడుగుల పెంపకం, ఇవాహనాలు, వ్యర్థ పదార్థాల నుంచి కుండల తయారీ తదితర రంగాలలో ఆదాయ మార్గాలు, ఇతర అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ మిషన్ మేనేజర్లు టి. అశోక్ కుమార్, రామకృష్ణ, ప్రసాద్, విజయ్ కుమార్, వివిధ జిల్లాలకు చెందిన జాబ్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# భూ యజమానుల సమక్షంలో రీ సర్వే : జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ వెల్లడి

గరుగుబిల్లి, మార్చి 8, ప్రభాతవార్త:



భూ యజమానుల సమ క్షంలో రీసర్వేను పారదర్శకంగా నిర్వహించాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని దలాయివలస గ్రామంలో పైలెట్ గ్రామంగా చేపడు తున్న రీసర్వే ప్రక్రియను శనివారం పరిశీలించారు. ఈసందర్భం గా జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ రైతులతో ముఖా ముఖి నిర్వహించారు. రీసర్వేలో గ్రామ భూ విస్తీర్ణం, ఇప్పటి వరకు పూర్తి చేసిన సర్వే, ఇంకా చేపట్టనున్న సర్వే వివరాలను తాసిల్దార్ పి బాలను అడిగి తెలుసు కున్నారు. భూమి కొలతలు వేసే ముందు రైతులకు ఫాం19 నోటీ సులు ఇస్తున్నది, లేనిది, అడంగల్ లోని రైతుల పేరు మీద ఉన్న భూమి విస్తీర్ణం కచ్చితంగా కొలతలు వేస్తు న్నారా, లేదా అనే విషయాలపై ఆరా తీశారు. భూ యజమానులకు నోటీ సులు జారీ చేసి వారి సమక్షంలోనే కొలతలు వేస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో 676 ఎకరాల్లో సర్వే పూర్తి కావాల్సి ఉండగా. 573 ఎకరాలు సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నోటీసులు అందించి వారి సమక్షంలోనే రోవర్ సహాయంతో ఖచ్చితమైన హద్దులను నిర్ణయించి రైతులకు భూమిని అప్పగించాలని సూచించారు. సర్వేలో లోపాలు, ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని భూ యజమానులకు కోరారు. రీసర్వే కొలతలలో తేడా రాకుండా రైతులు చూసు కోవా లని కోరారు. సర్వేలో పొరపాట్లకు తావివ్వరాదని, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. గ్రామ కంఠం భూమి గుర్తించి హద్దులు నిర్ణయించాలన్నారు. చెరువు ఆక్రమణలను ఉపేక్షించేది లేదని, ఎక్కడైనా దురాక్రమణలు ఉంటే తొలగించేందుకు చర్యలు తీసుకోవా లని తాసిల్దార్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఒ పిఆర్‌డి ఎల్ గోపాలరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రెవెన్యూ పరిశీలకులు ఎస్ ఎస్ జి ప్రసాదరావు, వి వి.శ్రీనివాస్, రైతులు, సర్వేబృందం, తదితరులు, పాల్గొన్నారు.

# ..నీలకంఠాపురంలో పిసా కమిటీ సమావేశం..

కురుపాం, మార్చి 8 ప్రభాతవార్త :



పీసా కమిటీ ఉపాధ్యక్షులు కార్యదర్శులు సమావేశం కురుపాం మండలం నీలకంఠాపురం పంచాయతీ లో నిర్వహించారు. శనివారం ఈ సమావేశానికి పీసా అధ్యక్షులు సర్పంచ్ అడ్డాకుల మన్మధరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం పంచాయతీలో వివిధ గ్రామాలు ప్రధానమైన సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా వేసవి సమీపిస్తున్న తరుణంలో త్రాగునీరు ఇబ్బంది లేకుండా అన్ని గ్రామాలకు చూడాలని మరి కొన్ని గ్రామలైన చిరికొండ ,సల్దంగి సంధిగూడ,కేదారాలంక, గ్రామాలకు రోడ్డు సదుపాయాలు కల్పించాలిని నాయుడు గూడ, పెదగూడ,గ్రామాలలో మంజూరైన స్కూల్ ప్రహరీలు గ్రామస్తులు ప్రేమేయాలు లేకుండా బయట వ్యక్తులు వచ్చి పనులు నిర్వహించడం పై ఆయా గ్రామాల పీసా ఉపాధ్యక్షులు కార్యదర్శులు మండిపడ్డారు .మరికొన్ని గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పనకు కార్యక్రమం పంచాయితీ 14 గ్రామాల పీసా ఉపాధ్యక్షుడు కార్యదర్శి లు ట్రైబల్ రైట్స్ పోరాం జిల్లా అధ్యక్షులు ఇంటికుప్పల రామకృష్ణ . పంచాయితీ పీసా ఉపాధ్యక్షుడు బిడ్డిక రామారావు విజయ ఆలిం లయ సమస్త నుండి పాల్గొన్నారు.

# ప్రపంచ మహిళా దినోత్సవంలో మహిళలు ఆనందం

సాలూరు, మార్చి 8 ప్రభాతవార్త :



సాలూరు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (, మెప్మా) సీఎంఎం పుష్పా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పుష్పా మాట్లాడుతూ అంత ర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహిళలందరూ స్ఫూర్తిగా తీసుకొని అభివృద్ధి చెందాలని స్పష్టం చేశారు. అనంతరం ఈ ఏడాది పురపాలక సంఘం పరిధిలో ఉన్న 29 మహిళా సంఘాలకు గాను 3 కోట్ల 65 లక్షల 10 వేల చెక్కును అందించారు. టిడిపి కౌన్సిలర్లు శైలజ, కొనిసి వరలక్ష్మి, యశోద, ఆర్పీలు, మెప్మా సిబ్బంది, మహిళా సంఘసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

గరివిడి, మార్చి 8 ప్రభాతవార్త :





మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ(ఎచ్చెర్ల) మెకానికల్ విభాగపు ప్రొఫెసర్ డాక్టర్ ఎన్. మధులత అన్నారు.మహిళలు ఇందిరాగాంధీ, సావిత్రి భాయి పూలే,సరోజిని నాయుడు తదితరులను ఆదర్శంగా తీసుకొని వాణిజ్య, వ్యాపార,కళా రంగాల్లో పురోగమించాలని ఆమె పిలుపునిచ్చారు. స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మహిళలు పురుషులు తో సమానంగా అన్నిరంగాల్లో పురోగమిస్తున్నారని ఆమె స్పష్టం చేశారు. మహిళలు వంటింటి పరిమితం అయ్యే రోజులు పోయాయన్నారు. ఈ సందర్భంగా బాలికల మధ్య నిర్వహించిన వకృత్వ, డిబేట్,ఆటలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు కళాశాల కు చెందిన మహిళా అధ్యాపకులు,సిబ్బందికి జ్ఞాపికలు అందించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయ ప్రసాద్,బ్రహ్మ కుమారి హేమలత, తదితరులు మహిళా దినోత్సవ ప్రాముఖ్యత, ప్రాధాన్యత ను వివరించారు. అతిథులు కి కళాశాల యాజమాన్యం దుశ్శాలువతో సత్కరించింది.కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ,పరిపాలనా అధికారి గరికిపాటి అనీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల శక్తిని గుర్తించి వారిని గౌరవించాలి

గరుగుబిల్లి, మార్చి 8 ప్రభాతవార్త



నాబార్డ్ డీడీఎం ఎస్ దినేష్ రెడ్డి.. మండలంలోని తోటపల్లి జట్టు ట్రస్ట్ నూతన కార్యాలయ ప్రాంగణంలో ప్రపంచ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్త్రీ అంటే ప్రకృతి ఇచ్చిన శక్తిఅని, ప్రేరణకు మూలమని, స్త్రీ ఎక్కడ గౌరవం పొందుతుందో ఆ ఇల్లు, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని జీవితంలో ప్రతి దశలోనూ మగవాడిని నడిపించేది మహిళామణులు మాత్రమే అని, స్త్రీ లేకపోతే జననం లేదు, గమనం లేదు, అసలు సృష్టి లేదని, తల్లిగా, సోదరిగా, భార్యగా, కూతురిగా వివిధ పాత్రలు పోషించడం జరుగుతుందని, మహిళ తన శక్తి సామర్థ్యాలతో ఆకాశానికి ఎదుగుతుందని, ఎందరికో స్ఫూర్తినిస్తూ లోకాన్ని మేల్కొల్పుతుందని, మహిళా ఒక చైతన్య దీప్తి ఒడిని బడిగా మలిచి ఉపాధ్యాయునిగా మారి, సమాజంలో క్రమశిక్షణ కలిగిన సైనికులను తీర్చిదిద్దగలదని, అదేవిధంగా ప్రకృతి వ్యవసాయంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నది మహిళా రైతులు మాత్రమేనని, తమ కుటుంబాలను, భూమాతను, ప్రకృతిని సంరక్షించుకోవడంతోపాటు ఆరోగ్యకరమైన ఉత్పత్తులను పండించి వినియోగించుకోవడంతోపాటుమిగులు ఉత్పత్తులను విక్రయించడం ద్వారా వినియోగదారుల యొక్క ఆరోగ్యాలను కూడా పరోక్షంగా కాపాడడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు కూడా స్త్రీని గౌరవించాలని సూచించడం జరిగినది. ఉత్తమ మహిళలుగా కొమరాడ మండలానికి చెందిన మండల అనసూయ, గరుగుబిల్లి మండలానికి చెందిన నడిమింటి లత, భామిని మండలానికి చెందిన అల్లు విజయశాంతి, సీతంపేట మండలానికి చెందిన రోజరమని లను గుర్తించి సత్కరించారు. జిల్లాలో ఉత్తమ ప్రకృతి వ్యవసాయ విస్తరణ కార్యకర్తలుగా గుర్తించి ఉత్తమ మహిళా అవార్డులు అందించారు.ఈ కార్యక్రమంలో విళీనీ। నుండి వీరభద్రా రెడ్డి, మురుగేషన్ తుంబలి శివాజీ, జట్టు ట్రస్ట్ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ ఎస్. ఎఫ్. ఏ లు, యం.టి.లు భామిని ,కొమరాడ గరుగుబిల్లి , సీతం పేట మండలాలకు చెందిన ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

# 20 లక్షల ఎన్ఆర్జీసీ పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్సీ

శృంగవరపుకోట, మార్చి 8 ప్రభాతవార్త



ఎస్.కోట పంచాయతీ సీతంపేటలోని కుల్లి కోనేరు వద్ద ఎన్ఆర్జీసీ నిధులు కింద మంజూరైన 15లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టనున్న కల్వర్టు పనులకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు శనివారం శంకుస్థాపన చేశారు.అదేవిధంగా ఎస్.కోట పోలీసు స్టేషన్ పరిధిలో ఎన్ఆర్జీసీ నిధులు కింద మంజూరైన ఐదు లక్షలతో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు ఎమ్మెల్సీ రఘురాజు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి గొంపక్రిష్ణ,ఎంపీపీ ఎస్.సోమేశ్వరావు,వైస్ ఎంపీపీ సుధారాజు,సర్పంచ్ సంతోషికుమారి,ఎంపీటీసీలు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి ప్రాధాన్యం మంత్రి కొండపల్లి

విజయనగరం, మార్చి 8 ప్రభాతవార్త ప్రతినిధి



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల అభివృద్ధి గురించి రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. స్త్రీనిధి బ్యాంక్ మండల సమాఖ్య భాగస్వాములను చేస్తూ రూ 60 కోట్ల మూలధనంతో 2011 లో ప్రారంభమైంది అన్నారు. ఈ బ్యాంక్ మహిళలకు సూక్ష్మ రుణాలు మంజూరు చేసి మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. స్త్రీనిధి బ్యాంక్ ప్రతి ఏడాది రూ 2400 కోట్లు స్వయం సహాయ సంఘాల ద్వారా మహిళలకు రుణాలు ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం స్త్రీనిధి బ్యాంక్ నుంచి 950 కోట్లు పీడీ ఎకౌంట్ కు మళ్లించి ఎన్నికలకు ముందు 200 కోట్లు తిరిగి చెల్లించిందన్నారు. మిగిలిన రూ 750 కోట్లలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ 150 కోట్లు తిరిగి చెల్లించిందన్నారు. స్త్రీనిధి బ్యాంక్ నిధులను దారి మళ్ళించిన గత పాలకులు బ్లూ మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు దుష్ప్రచారానికి పాల్పడటం వారి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం ప్రారంభించాలన్న ఆలోచన చేశామన్నారు. స్త్రీ నిధిలో ఉన్న స్వయం సహాయ సంఘాల మహిళల స్వంత నిధుల నుంచి యస్ హెచ్ జి మహిళల సొంత అవసరాలకు ముఖ్యంగా వారి పిల్లల పెళ్లిళ్లకు, ఉన్నత చదువులకు అతి తక్కువ వడ్డీకి ఇవ్వాలన్న ఆలోచన చేశామన్నారు. మహిళల అభివృద్ధికి పెద్దపీట వేసింది తెలుగుదేశం పార్టీయేనని స్పష్టం చేశారు.

# ఘనంగా మహిళా దినోత్సవం



విజయనగరం, మార్చి 8 ప్రభాతవార్త ప్రతినిధి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నిర్వహించిన వివిధ కార్యక్రమాలలో శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పాల్గొన్నారు. ముందుగా మహారాజ కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో పాల్గొన్నారు. తరువాత జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత, పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పల నాయుడుతో కలిసి రాజీవ్ క్రీడా మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకముందు విజయనగరం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆమె జిల్లా ఇంచార్జ్ మంత్రి అనితతో కలిసి జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని విజయనగరం బీసీ కోలనీ వద్ద గల తెలుగు మహిళా ప్రాంగణంలో ప్రారంభించారు.

# సహజ నాడప్ కంపోస్ట్ పిట్ తయారీ

పాచిపెంట, మార్చి 8 ప్రభాతవార్త :



ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా సహజ సిద్ధమైన ఎరువుల తయారీకి సహజ నాడే పిట్ ఎంతగానో ఉపయోగపడుతుందని వ్యవసాయ అధికారి కె తిరుపతిరావు అన్నారు. మండలంలో కర్రీ వలస గ్రామంలో ఐ సి ఆర్ .పి .సుమలత ఆధ్వర్యంలో రైతు లండ నారాయణరావు సహజ నాడెప్ కంపోస్టు పిట్ ను తయారు చేశారు. గ్రామంలో దొరికే అనవసరంగా వ్యర్థంగా పడి ఉన్న తూటి కాడ లను అల్లి సహజ నాడ కంపోస్ట్ ఫిట్ తయారు చేసుకోవాలని అడుగున పేడతో శుభ్రంగా అలికి దానిలో చెట్ల వ్యర్థాలు గట్లపై ఉన్న కంపు రోడ్డ ఆకులు వంటి వాటిని వేసి పొరలు పొరలుగా పేడతో అలుకుతూ మూడు లేదా నాలుగు తరలగా వేసుకోవాలని పిట్టు పూర్తిగా నిండిపోయిన తర్వాత మెత్తటి మట్టి మరియు పేడ మిశ్రమంతో పైన అలికి ఉంచి 30 లేదా 40 రోజులు కప్పి ఉంచినట్లయితే సారవంతమైన ఎరువు తయారవుతుందని తెలిపారు. ప్రస్తుతం పెసర మినుము, ఉలవ వంటి పంటలు నూర్పులు జరుగుతున్నాయని వీటి తాలూకా వ్యర్థాన్ని ఈ సహజ నాడెప్పు పిట్ లలో వేసుకున్నట్లయితే అత్యంత సారవంతమైన ఎరువు తయారవ్వడమే కాకుండా వ్యర్థాలను రీసైకిల్ చేయడం వలన పర్యావరణాన్ని కాపాడినట్లు అవుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రకృతి సేద్య సిబ్బంది విజయ్ మరియు సురేష్ పాల్గొన్నారు.

# ఉపాధి పనులపై సామాజిక తనిఖీలు

దత్తిరాజేరు, మార్చి 8 ప్రభాతవార్త :



2023 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2024 మార్చి 31తేదీ వరకు జరిగిన 1309 పనులకుగాను 19 కోట్ల 26 లక్షల 49 వేల 275 రూపాయలు తో 35 గ్రామ పంచాయతీలో చేపట్టిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఏపీవో వెంకటప్పలనాయుడు తెలిపారు మండల సమైక్య కేంద్రంలో సామాజిక తనిఖీ అధికారులు, సిబ్బందితో శనివారంసమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి డిఆర్‌పిలు పాల్గొన్నారు. డిఆర్పి నాయుడు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో సోషల్ ఆడిట్ సిబ్బంది ఉపాధి పనులపై సామాజిక తనిఖీలు చేపడతారు కావున సాంకేతిక సహాయకులు మా సిబ్బందికి వారి సహాయం అందిస్తారని అన్నారు పిఆర్‌జెఈ రమా డిఆర్‌పి బాబ్జి శ్రీను టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు,

# మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి

చీపురుపల్లి, మార్చి 8 ప్రభావతార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళా సమృద్ధి యోజన కొరకు కృషి జరుపుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చీపురుపల్లి పట్టణ ప్రధాన కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన పార్టీలో కూడా పార్టీ అభివృద్ధి కొరకు కృషి జరుపుతున్న పలువురు మహిళా ప్రతినిధులను పుష్పగుచ్చాలు సాలువులు అందజేసి సన్మానం జరిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు రౌతు కామనాయుడు, కనకమాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, ఆర్ఇసిఎస్ మాజీ చైర్మన్ దండాల రామచంద్రుడు, గరివిడి మాజీ ఎంపీపీ పైన బలరాం, గరివిడి నాయకులు ఆరిపాక సురేష్, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు ముల్లు రమణ, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ కమిటీ కన్వీనర్ ఆరతి సాహూ, ఎస్సీ సెల్ ప్రతినిధి సబ్బి సోనియా, చీపురుపల్లి గరివిడి మెరకముడిదం గుర్ల మండలాలకు చెందిన పలువురు మహిళా ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొనగా వారిని ఘనంగా సన్మానించారు.

# మహిళలు చైతన్య వంతంగా వ్యవహరించాలి

## జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి

నెల్లిమర్ల, మార్చి 8 ప్రభాతవార్త



మహిళలు చైతన్య వంతంగా వ్యవహరించాలని టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి అన్నారు. తన స్వగృహం వద్ద శనివారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన మహిళా నాయకురాళ్లు వనజాక్షికి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. అలాగే దుశ్శాలువ కప్పి సత్కారం చేశారు. మహిళలను ఉద్దేశించి వనజాక్షి మాట్లాడారు. నేటి సమాజంలో పురుషులకు ధీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. విద్యారంగంతో పాటు సేవా రంగం, రాజకీయ రంగంలో కూడా మహిళలు ఉన్నత స్థితికి చేరుకుంటున్న సంగతి ప్రతి మహిళ తెలుసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంలో పలువురు మహిళలు మంత్రి పదవులు నిర్వర్తిస్తున్న సంగతి అందరికి తెలిసిందేనని అన్నారు. మహిళల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. టిడిపి మహిళా నాయకురాళ్లు కింతాడ కళావతి, బొంతు ఉమ, చిల్లా పద్మావతి, చీకటి సుహాసిని, కాళ్ల సత్యవతి, లక్ష్మి, గౌరి, పొదుగు కృష్ణవేణి, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# సీతయ్య ఫౌండేషన్‌లో 'మహిళా దినోత్సవం'



కంచిలి, మార్చి 8 ప్రభాతవార్త

పరిస్థితుల ప్రభావంతో దక్షత లేనటువంటి పరిస్థితుల్లో వయోభారంతో వృద్ధాశ్రమం దరి చేసిన వృద్ధులు, మాతృమూర్తులు ఎవరూ లేని అనాథలం అనే భావన నుంచి దూరం చేయాలనే సదుద్దేశ్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోంపేట వెలుగు ఎంఎంఎస్ ఎపిఎం కొత్తకోట రమణమ్మ మరియు సోంపేట క్లస్టర్ వీఓఏలు, సభ్యులు శనివారం సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమంకు వచ్చి ఆశ్రమంలో శేష జీవితం పొందుతున్న వృద్ధులను మాతృమూర్తులుగా ఆరాధిస్తూ శాలువ, పుష్పగుచ్ఛంతో సత్కరించి అక్కున చేర్చుకుని తల్లి బిడ్డల వలే ప్రేమను పంచుకుంటూ మహిళా దినోత్సవం జరుపుకున్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

కంచిలి, మార్చి 8 ప్రభాతవార్త



గతంలో కంచిలి ఎంఈఓగా వృత్తి నిర్వహించిన సోంపేటకు చెందిన జన్నిల బాలకృష్ణ (67) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అలాగే మండల పంచాయతీ కేశుపురం గ్రామానికి చెందిన కామా ప్రధాన్ (68) ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఆయా బాధిత కుటుంబాలకు కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుం జయ రావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ దుర్గాశి ధర్మారావు, మాజీ ఏఎంసీ చైర్మన్ లడ్డుకేశవపాత్రో, జెసిఎస్ కన్వీనర్ కొనపల సురేష్, బూరగాం ఎంపీటీసీ ప్రతినిధి మడ్డు వెంకటరావు, మండల సర్పంచ్ రామచంద్ర ప్రధాన్ తదితర గ్రామాల పెద్దలు, యువకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న వైద్యం కుదరదు

## -తేల్చి చెప్పిన వైద్యులు - ఖంగుతిన్న రోగి బంధువులు




రాజాం, మార్చి 8 ప్రభాతవార్త

మనిషికి ఏదైనా రోగం వస్తే ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకుంటాం. అదే విధంగా రాజాం పట్టణంలో ఆదర్శనగర్‌కు చెందిన ఓ బాలిక చెవి నొప్పి గురించి రాజాం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే అక్కడ ఈఎన్‌టి ప్రముఖ వైద్యులు నేతాజీ పరిశీలించి ఈ వైద్యం ఇక్కడ అవ్వదు. మీరు రిమ్స్ ఆసుపత్రికి వెళ్లాలంటూ ప్రతిపాదించారు. అలాగే వీటికి సరిపడే మందులు కూడా ఇక్కడ లేవని వేరే దగ్గరికి వెళ్లి తీసుకురమ్మని చెప్ప సాగారు. ఈ విధంగా చెప్పడంతో రోగి తండ్రి అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయంలో బాలిక తండ్రి మీడియాతో మాట్లాడుతూ మా అమ్మాయికి చెవి నొప్పి వస్తుందని చెప్పి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పిస్తే అసలు కనీసం వైద్యం చేయకుండా వేరే ఆసుపత్రికి వెళ్లమని చెప్పారు. ఏమి తోచక వేరొక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేసుకోవల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలకు ప్రభుత్వాలు ప్రజారోగ్య సమస్యలకు సంబంధించి కొన్ని వేల కోట్లు ఖర్చుపెడితే, కనీస సౌకర్యాలు కూడా ఈ ఆసుపత్రిలో కల్పించకపోవడం చాలా బాధాకరమైన విషయమని తేల్చి చెప్పారు. ఈ విషయంపై ఆసుపత్రి సూపరింటెండెంట్ హరిబాబును వివరణ కోరగా ఇకపై ఇటువంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా చూస్తామని చెప్పారు.

# ఎల్లమ్మ జాతరలో పోటెత్తిన భక్తులు

సోంపేట, మార్చి 8 ప్రభాతవార్త



జామి ఎల్లమ్మ జాతర సందర్భంగా సోంపేటలో భక్తులు పోటెత్తారు. ఏడాదికోకసారి వారం రోజులు జరిగే ఈ యాత్రలో సోంపేట పట్టణంతో పాటు చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. సోంపేట సీఐ మంగరాజు, ఎస్సై లోవరాజు ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు పూర్తి స్థాయిలో సహకారాన్ని అందించారు.

# వస్తు విలువ ఆధారిత అభివృద్ధికి జాతీయస్థాయి అవార్డు



సీతంపేట, మార్చి 8 ప్రభాతవార్త

మన్యం సహజరైతు ఉత్పత్తిదారుల కంపెనీకి వస్తు విలువ ఆధారిత అభివృద్ధికి జాతీయస్థాయి అవార్డు లభించింది. శనివారం కేరళ రాష్ట్రంలో త్రిస్సూర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఈఎస్ఏఎఫ్ వ్యవస్థాపకులు పాల్ జోసెఫ్ రిజర్వ్ బ్యాంకుకు చెందిన సతీష్ కె.మల్హోత్ర చేతుల మీదుగా అవార్డుతో పాటు లక్ష రూపాయల ప్రోత్సాహకం ఆర్ట్స్ సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు మన్యం సహజ కంపెనీ సీఈఓ బి.శంకరరావు అందుకున్నారు. మహిళా రైతులకు వివిధ రకాల శిక్షణలు, అటవీ ఉత్పత్తులు, కొండ చీపుర్లు, పైనాపిల్, సీతాఫలం, పసుపు ద్వారా తయారు చేసిన ఉత్పత్తులకు శిక్షణ ఇప్పించి, వస్తు విలువ ఆధారిత అభివృద్ధి వారికి జీవన నైపుణ్యాలు మెరుగుపరిచి వారి జీవితాలను మెరుగుపర్చాలనే ఉద్దేశ్యంతో ఈ కంపెనీ ముందుకు వెళ్తుందని అన్నారు.

# మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

సీతంపేట, మార్చి 8 ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మల్లిపే సెంటర్ పరిధిలో పని చేస్తోన్న మహిళా ఉపాధ్యాయులందరికీ ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. శనివారం మల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మహిళా ఉపాధ్యాయులు హాజరయ్యారు. వారం దరికీ ఆ పాఠశాలలో పని చేస్తోన్న ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు. మహిళా సాధికారత సాధించాలంటే మహిళలందరూ అన్ని రంగాల్లో ముందుకు రావాలని మంచి విద్యావేత్తలు కావాలని నవ సమాజాన్ని నిర్మించాలని రేపటి సమాజం కోసం విలువలతో కూడిన భావి భారత పౌరులకు తయారు చేయడంలో స్త్రీమూర్తులు అందరూ కీలక పాత్ర పోషించాలని వక్తలు స్పష్టం చేశారు. అదే విధంగా మండల మహిళా సమైఖ్య కార్యాలయంలో మహిళా సంఘ సభ్యులకు ఎంపీడీఓ గీతాంజలి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, సర్పంచ్ కళావతి పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

## జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు





శ్రీకాకుళం, మార్చి 8 ప్రభాతవార్త

మహిళా అభ్యున్నతికి సాధికారతకు ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మహిళా అభివృద్ధి, సంక్షేమ దిశగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. శ్రీకాకుళం పట్టణంలోని 8 ఫీట్ రోడ్‌లో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజం వ్యవస్థ బాగుపడాలంటే మహిళలు అన్ని రంగాలల్లో అభివృద్ధి పథంలో పయనించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. ఆర్థిక స్వావలంబన కోసం మహిళా సంఘాలను డ్వాక్రా బజారులను ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని, మరింత అభివృద్ధి వైపు పయనించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కూన రవికుమార్, బగ్గు రమణమూర్తి, గౌతు శిరీష, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణ, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వాతి శంకర్‌ను, కొన్ని రంగాల్లో మహిళలను సత్కరించారు. మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధ్యేయం

## మహిళలను ఘనంగా సన్మానించిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్

రణస్థలం, మార్చి 8 ప్రభాతవార్త



మహిళలను శక్తివంతులుగా తీర్చిదిద్దేలా వారి సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కమ్మసిగడాం శ్రీమహాలక్ష్మితల్లి ఆలయ ఆవరణలో మహిళలకు ఎమ్మెల్యే అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ సంక్షేమం దృష్ట్యా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి బంటుపల్లి సర్పంచ్ నడుకుదిటి రజనీఎన్ఇఆర్, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ప్రజా వారధికి విశేష స్పందన

## -ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్



రణస్థలం, మార్చి 8ప్రభాతవార్త

మండలంలోని నడుకుదిటిపాలేంలోని ఎచ్చెర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజా వారధి కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు స్వయంగా ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ఎమ్మెల్యే ప్రజల నుంచి అందుకున్న ఆర్జీలను సంబంధిత అధికారులకు పంపించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. నాలుగు మండలాల నుంచి వచ్చిన ఆర్జీదారులతో క్యాంపు కార్యాలయం కిక్కిరిసిపోయింది. కూటమి నాయకులు పాల్గొన్నారు.




కంచిలిలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎం.లలిత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు శనివారం 44 గ్రామ సంఘాల అధ్యక్షులు, గ్రామ సంఘ సహాయకులు, సిబ్బంది నిర్వహించారు. అధ్యక్షులు ఎం.లలిత, ఎస్.ప్రసాదరావు ఎపిఎం, సీసీలు పాపారావు, రాణి, ధనలక్ష్మి, ప్రమీల, అకౌంటెంట్ స్వప్న, భవానీ, వీఓఏలు పాల్గొన్నారు. ప్రభాతవార్త-కంచిలి




